# తానా పత్రిక

Telugu Association of North America

Volume - 32 ❖ Issue - 9 ❖ November 2025






With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.



bestbrains
LEARNING CENTERS

Volume-32 Issue-9
November 2025

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*President*
**Naren Kodali**
703-371-5029; president@tana.org

*Executive Vice President*
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

*Immediate Past President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

*Secretary*
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

*Treasurer*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

*Joint Secretary*
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

*Joint Treasurer*
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

*Community Services Coordinator*
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

*Cultural Services Coordinator*
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

*Women Services Coordinator*
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

*Special Projects Coordinator*
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

*International Coordinator*
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

*Sports Coordinator*
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

*Health Services Coordinator*
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

*Benefits Coordinator*
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

*Media Coordinator*
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

*NRI Students Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org

*Social Welfare Coordinator*
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

*Youth Coordinator*
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

*Education Coordinator*
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

*Regional Coordinators*
**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West




**ముఖచిత్రం:**
చూడాలేగాని ఎంతో శిల్పసంపద
గల భారతదేశంలో రామేశ్వరంలోని
రామనాథస్వామి దేవాలయ కారిడార్


రైతులకు పరికరాల పంపిణీ
16





మొంథా తుఫాన్ బాధితులకు తానా అన్నదానం
18

మిచిగన్‌లో స్కూల్ బాగ్‌ల పంపిణీ
22





తానా మిడ్-అట్లాంటిక్ వలంటీర్ల ఫుడ్ డ్రైవ్
24

తానా న్యూజెర్సీ హైకింగ్ ఈవెంట్
26




## ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
రైతు కోసం తానా ... 14
కృష్ణాజిల్లాలో బోర్‌వెల్, వాటర్‌పంప్‌కు విరాళం ... 20
న్యూజెర్సీలో చిత్ర గానలహరి ... 28
అమృతం పంచిన కవి దాశరథి
- నందిని సిధారెడ్డి ... 30
కథ - సవతి తమ్ముడు
- మునిపల్లె రాజు ... 34
వంశీ పొలమారిన జ్ఞాపకాలు
ఆనాటి అన్వేషణ ... 42
కథ - ధీర
- అనిసెట్టి శ్రీధర్ ... 50
జ్ఞాపకాలు - కార్తీకం
- ఎ. జగన్నాథ శర్మ ... 56
సినిమా - 2026లో కసిగా పనిచేస్తారట!
- జలపతి & శ్రీ అట్లూరి ... 58



# సంపాదకీయం

కొనసాగుతున్న పండుగల పరంపరలో అమెరికాలో అత్యంత ఉత్సాహకరమైన, ఆనందకరమైన పండగ ‘థాంక్స్ గివింగ్.’ సాధారణ పండుగలకు భిన్నంగా కోలాహలంగానూ, ఇంటింటా ఆత్మీయుల కలయిక, డిన్నర్‌లతోనూ జరుపుకునేది.

తానా సేవాకార్యక్రమాలు ఊపందుకున్నాయి. అమెరికాలోను, తెలుగు రాష్ట్రాల్లోను అన్నిరకాల ప్రజలకు సహాయ సహకారాలందిస్తోంది. గత నెలలో వచ్చిన మొంథా తుఫాను ఆంధ్రప్రదేశ్‌ను అల్లకల్లోలం చేసింది. రైతన్నల పంట నేలపాలైంది. వారందరికీ తానా తన శక్తికొద్దీ సహాయసహకారాలు అందిస్తోంది. రైతు కోసం తానా’ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పరికరాల రూపంలో వారికి సహాయం కొనసాగుతూనే ఉంది.

ఇది నలుగురు ప్రముఖ రచయితల శతజయంతి సంవత్సరం. అందులో ఒకరైన ఆరుద్ర గురించి సమగ్ర వ్యాసాన్ని గత సంచికల్లో ప్రచురించాము. ఇప్పుడు ప్రముఖ కవి, సినీ గేయరచయిత దాశరథి కృష్ణమాచార్యులు పై వ్యాసం, ప్రముఖ కథారచయిత మునిపల్లె రాజు కథ ఈ సంచికలో ప్రచురిస్తున్నాము. వచ్చే సంచికలో మరో శతజయంతి రచయిత, కవి బైరాగి గురించి మాట్లాడుకుందాము.

అందరికీ థాంక్స్ గివింగ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

ధన్యవాదాలతో...

సాయి బ్రహ్మానందం గొర్తి

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

# TANA Member Benefits







## Car Rentals

**Enterprise and National Car Rental**

Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634 Upto 65% off

Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# TANA
# Immigration Seminar
## on OPT / H4 EAD Auto Extension

**Date Nov 16, 2025**
**Time: 03:00 PM Eastern Time (US and Canada)**



**Webinar by**
**Jonathan Wasden**




SCAN QR CODE FOR
IMMIGRATION SEMINAR

**Join us for a discussion on what you can do to save your EADs and jobs.**

Your OPT and H4 EAD Auto Extension is ended on October 30th This will cause massive job loss as you wait for USCIS to process your EAD. USCIS is also ending OPT EADs in 2026.

**Join Zoom Meeting**
https://us06web.zoom.us/j/89146323139?pwd=Ttvo08dpDIscIN8h4LYIJDRvHAZX5K.1
Meeting ID: 891 4632 3139 | Passcode: 144653

**Dr. NAREN KODALI** | President
**SRINIVAS LAVU** | EVP

**RAVI POTLURI** | Tana Board of Director
**SUNIL PANTRA** | Secretary
**RAJA KASUKURTHI** | Treasurer

**DR. UMA R. KATIKI (ARAMANDLA)** | NRI Students Coordinator
**KIRAN DUGGIRALA** | Foundation Trustee
**SATISH KOTAPATI** | Regional Representative DFW

# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027



**Naren Kodali**
*President*



**Srinivas Lavu**
*Executive Vice President*



**Niranjan Srungavarapu**
*Past President*



**Sunil Pantra**
*Secretary*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*



**Lokesh Konidala**
*Joint Secretary*



**Rajesh Yarlagadda**
*Joint Treasurer*



**Sai Bollineni**
*Community Service Coordinator*



**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*



**Krishna Prasad Sompally**
*International Coordinator*



**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*



**Madhuri Yeluri**
*Health Services Coordinator*



**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*



**Paramesh Devineni**
*Media Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*



**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*



**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*



**Venkata Rao Adusumalli**
*Education Coordinator*

# REGIONAL COORDINATORS



**Sudheer Chand Narepalepu**
*New Jersey*



**Srinivas Bharthavarapu**
*New York*



**Phani Kantheti**
*Mid Atlantic*



**Sudheer Kommi**
*Capital*



**Ravi Chandra Vadlamudi**
*Appalachian*



**Ramprasad Chilukuri**
*North*



**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*



**Ravi Kumar Potla**
*South Central*



**Satish Kotapati**
*DFW*



**Hemakumar Gotti**
*Southern California*



**Mounika Manikonda**
*New England*



**Shekar Kollu**
*South East*



**Ramakrishna Vankina**
*North Central*



**Sudheer Unnam**
*North West*



**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*

# TANA FOUNDATION 2025-2027



**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*



**Bhakta Balla**
*Foundation Trustee*



**Srinivasa Kukatla**
*Foundation Trustee*



**Raja Surapaneni**
*Foundation Trustee*



**Naren Kodali**
*President (Ex-Officio)*



**Srinivas Yenduri**
*Foundation Trustee*



**Suresh Puttagunta**
*Foundation Trustee*



**Sridhar Gottipati**
*Foundation Trustee*



**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*



**Dr. Prasad Nalluri**
*Foundation Trustee*



**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*



**Kiran Duggirala**
*Foundation Trustee*



**Trilok Kantheti**
*Foundation Trustee*



**Sateesh Kommana**
*Foundation Trustee*



**Tagore Mallineni**
*Foundation Trustee*



**Devendra R Lavu**
*Foundation Trustee*



**Satish Meka**
*Foundation Trustee*



**Srinivas Oruganti**
*Foundation Trustee*



**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600) (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము
## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా
# TARPAULINS

SCAN FOR DONATION

**PER EACH TARPAULIN: $25**

"Support our farmers with multi-use “Tarpaulins” for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."





**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# రైతు కోసం తానా

విత్తనం మొలకెత్తాలి...

చేనులో కలుపు పీకాలి...

పంటకు పట్టిన చీడను వదిలించాలి...

అకాల వర్షాలను తట్టుకోవాలి...

ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...

సమాజానికి ఆహారం పెట్టాలి...

తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ

కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న

రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.

రండి...

'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...

కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA
Our Youth are Our Heritage
Est:1977
www.tana.org
రైతుకోసం
తానా
SCAN FOR DONATION
SUPPORT FARMERS
WITH COST-EFFECTIVE, EASY-TO-USE
LIGHTWEIGHT SPRAYERS
AND PROTECTIVE KITS THAT ENHANCE
CROP PRODUCTIVITY AND ENSURE
THEIR HEALTH AND SAFETY.
PER EACH
POWER SPRAYER WITH
PROTECTIVE KIT
$100
MASK
GLOVES,
GOGGLES
TORCH LIGHT
UMBRELLA
Donate: https://tana.org/donation/tana/80
RAJA KASUKURTHI
TANA Secretary
Project Coordinator
RAMANA ANNE
Rythu Kosam Chair
(704) 245-3891
Dr. JANAIAH KOTA, Ph.D
Rythu Kosam Advisor
(614) 499-7733
ANIL YALAMANCHILI
Rythu Kosam Advisor
(216) 256-3821
VENKAT KOSARAJU
Rythu Kosam Co-Chair
(614) 535-7129
PRASAD KOLLI
Rythu Kosam Co-Chair
(402) 807-6162
VEERALENIN THULLURI
Rythu Kosam Co-Chair
(708) 528-9446
PREM KONDREDDI
Rythu Kosam Co-Chair
(201) 286-7760
SRINIVAS CHOWDARY YALAMANCHI
Rythu Kosam Co-Chair
(302) 753-4886
SUDHAKAR BODDU
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# తానా ఆధ్వర్యంలో రైతులకు పరికరాల పంపిణి

రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని, తానా రైతు కోసం కార్యక్రమం ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) కృష్ణాజిల్లా వీరవల్లిలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు రూ. 20 లక్షల విలువైన పవర్ స్ప్రేయర్లు, పరజాలు మరియు భద్రతా కిట్లు అందజేశారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి శ్రీ వాసంసెట్టి సుభాష్, కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ డి.కె. బాలాజీ, గన్నవరం ఎమ్మెల్యే శ్రీ వెంకటరావు యార్లగడ్డ, గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ గుడవల్లి నరసయ్యలాంటి ప్రముఖులు హాజరయ్యారు.

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, ట్రెజరర్ రాజా కసుకుర్తి నాయకత్వంలో, పురుగుమందులు తగ్గించడానికి ఉప యోగపడే ఆధునిక పవర్ స్ప్రేయర్లు మరియు కోత




అనంతరం పంటలను వర్షం, గాలి వంటి సమస్యల నుండి రక్షించే పరజాలు పంపిణీ చేశారు. గ్రామ రైతులు తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, పేద మరియు మధ్యతరగతి రైతులు, వ్యవసాయ కార్మికుల జీవితాల్లో ఇవి ఎంతో ఉపయోగకరమని అభినం దించారు.



ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న నాయకులు, ముఖ్యంగా తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి, ఇతర నాయకుల సేవాస్ఫూర్తిని అభినందించారు. భారతీయ రైతుల సంక్షేమం కోసం ప్రవాస భారతీయ సంస్థ చేస్తున్న ఈ సేవ “అమూల్యమైనది, మాతృభూమికి గొప్పసేవ” అని పేర్కొన్నారు.

స్థానిక తానా వాలంటీర్ మరియు రైతు నాయకుడు శ్రీధర్ కలపాల కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ, పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రైతులు ప్రపంచాన్ని పోషించేవారు కాబట్టి, ఇలాంటి సేవలు చాలా అవసరమని తెలిపారు. గ్రామంలోని పలువురు రైతులు, రైతు సంఘం నాయకులు అళ్ల గోపాల కృష్ణ, బుజ్జి గుండపనేని, శ్రీనివాస్ వెములపల్లి ఈ కార్యక్రమంలో పాల్గొని తానాకు కృతజ్ఞతలు తెలిపారు.









## తానా సహాయం

# మొంథా తుఫాన్ బాధితులకు ఒంగోలులో అన్నదానం

ప్రకృతి విపత్తు మొంథా తుఫాన్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సాయంగా, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) మానవతా సేవా కార్యక్రమాన్ని చేపట్టింది.

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ లావు, కార్యదర్శి రాజా కసుకుర్తి సహకారం మరియు మార్గదర్శకత్వంలో, సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని దత్తాత్రేయ కాలనీ, బలరాం కాలనీ ప్రాంతాలలో సుమారు 600 మందికి అన్నదానం నిర్వహించారు.

బాధితులకు వేడి భోజనం, అరటి పండ్లు, వాటర్ బాటిల్స్ అందజేసి తానా సేవా దృక్పథాన్ని మరోసారి ప్రదర్శించింది.

ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ, "ప్రకృతి విపత్తుల సమయంలో మనసున్నవారు ముందుకు రావడం సమాజం బలాన్ని చూపిస్తుంది. తానా సహకారంతో ఈరోజు ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు అన్నదానం చేయగలిగాం," అని తెలిపారు.

భవిష్యత్తులో కూడా వరదలు లేదా ఇతర విపత్తుల కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తానా మరియు సూర్యశ్రీ ట్రస్ట్ కలిసి సహాయం చేస్తాయని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ సయ్యద్ షహనాజ్, కార్యదర్శి షేక్ సర్దార్ భాష, గౌరవ సలహాదారుడు మండవ సుబ్బారావు,








జనసేవ శ్రీనివాస్, మేడిశెట్టి సుబ్బారావు, కల్లూరి లక్ష్మయ్య, ఇతరులు పాల్గొన్నారు.

"కేవలం విదేశాల్లోనే కాదు, స్వదేశంలో కూడా ప్రతి అవసరమైన వ్యక్తికి సహాయం చేయడమే." మా సేవల లక్ష్యం అని తానా ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు.









# కృష్ణాజిల్లాలో బోర్‌వెల్, వాటర్ పంప్‌కు తానా విరాళం




గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) శోభనాద్రిపురం గ్రామంలో కొత్త బోర్‌వెల్ మరియు వాటర్ లిఫ్టింగ్ పంప్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసింది. రూ. 2 లక్షల విలువైన ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 300 ఇళ్లకు శాశ్వత తాగునీటి సౌకర్యం లభించనుంది.

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, ట్రెజరర్ రాజా కసుకుర్తి నాయకత్వంలో ఈ సేవా కార్యక్రమం అమలైంది. గ్రామ ప్రజలకు శుద్ధమైన నీటి సౌకర్యం అందించాలనే లక్ష్యంతో తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి వ్యక్తిగతంగా రూ. 2 లక్షలు విరాళంగా అందించారు.

కొత్తగా ఏర్పాటుచేసిన బోర్‌వెల్ మరియు పంపింగ్ సిస్టమ్‌ను గన్నవరం ఎమ్మెల్యే శ్రీ యార్లగడ్డ వెంకటరావు ప్రారంభించారు. గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సదుపాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంతకుముందు రోజూ 3 మైళ్ల దూరం నడిచి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఇప్పుడు తొలగిపోయింది అని వారు తెలిపారు.

తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడిన గ్రామస్తులు, ఈ కీలక అవసరాన్ని తీర్చినందుకు తానాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదుపాయం గ్రామంలోని ఆరోగ్య పరిస్థితులను, శుభ్రతను, దైనందిన జీవితాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, ట్రెజరర్ రాజా కసుకుర్తి గ్రామీణ పేదకుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచే కార్యక్రమాలకు తానా ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన గ్రామాలకు అవసరమైన సేవలను అందించడంలో తానా కొనసాగిస్తుందని వారు అన్నారు.

# TEKLabs Inc

*Kindling the Thirst for Knowledge*

*Learn/Practice/Innovate/Master you skills in Advanced Embedded Systems*

## ARE YOU AN ELECTRICAL / ELECTRONICS / COMPUTER ENGINEERING STUDENT ?

## SHAPE UP YOUR SKILLS IN COMPETITIVE EMBEDDED DOMAIN



**Aerospace**



**Automative**



**Medical**




**Industraial Automation**

## WHAT WE OFFER

- Excellent Instructors with over 15 years industry experience
- Hands on job oriented training with real time projects
- 24x7 Lab Access for students to practice and learn
- Help with resume preparation
- Help with interview questions
- Interview support
- On-project support
- Marketing Team for a quick placement on a client project
- E-Verified employer
- Excellent referral bonus program
- Small class size so you get personal attention from the instructor
- Competitive Salary (Percentage Ratio)
- H1B Visa & GC sponsorship
- Free Accommodation is available in MI for Students and out-of-town applicants for the duration of the Training Program and until Placement on Client Project.

## For More Details

24155 Drake Rd Suite 200-B, Farmington Hills Michigan - 48335

**Phone:** (248) 246-1865 | **Email-Id:** info@teklabsinc.com

# మిచిగన్‌లో తానా స్కూల్ బ్యాగుల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నార్త్ రీజినల్ ప్రాంతం నాయకుల ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకోసం బాక్‌ప్యాక్ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పిల్లలకు స్కూల్ బాగ్‌లను, కిట్‌లను పంపిణీ చేశారు. అక్టోబరు 21వ తేదీన ఉదయం 11 గంట లకు ఈస్ట్ పాయింట్ మిడిల్ స్కూల్‌లో ఈ కార్యక్రమం విజయ వంతంగా జరిగింది.

ఈ సేవా కార్యక్రమానికి తానా కార్యదర్శి సునీల్ పంత్ర, తానా ఫౌండేషన్ ట్రస్టీ కిరణ్ చౌదరి, నోవి నగర జోనింగ్ బోర్డు ఛైర్మన్ జో పెద్దిబొయిన తమ సహ కారాన్ని అందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఉత్తర ప్రాంత ప్రాంతీయ సమన్వయకర్త రాంప్రసాద్ చిలుకూరి ధన్యవాదాలు తెలియజేశారు.










TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం
సుస్వాగతం
PUMA







# తానా మిడ్-అట్లాంటిక్ యూత్ వలంటీర్ల ఫుడ్ డ్రైవ్




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్–అట్లాంటిక్ ఆధ్వర్యంలో అక్టోబర్ 26వ తేదీన పెన్సిల్వేనియాలోని హనీ బ్రూక్, చెస్ట్‌నట్ రిడ్జ్‌లో యూత్ ఫుడ్ డ్రైవ్ 2025 కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. రెండు రోజుల్లోనే, చెస్ట్‌నట్ రిడ్జ్ కమ్యూనిటీ అద్భుతమైన స్పందనతో, అవసరమైన కుటుంబాలకోసం పెద్ద మొత్తంలో ఆహారాన్ని సేకరించింది. ఈ డ్రైవ్ డిసెంబర్ 6 వరకు కొనసాగుతుంది. సేకరించిన విరాళాలన్నీ చెస్టర్ కౌంటీ ఫుడ్ బ్యాంక్‌కు అందిస్తామని తానా నాయకులు చెప్పారు. స్థానికంగా ఉన్న పేదలను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తానా నాయకులు చేపట్టారు.

ఈ కార్యక్రమానికి తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్–అట్లాంటిక్ రీజినల్ ప్రతినిధి ఫణి కంతేటి, తానా బెనిఫిట్స్ కో–ఆర్డినేటర్ వెంకట్ సింగు, ఫుడ్ డ్రైవ్ కో–ఆర్డినేటర్ గోపి వాగ్వాల, యూత్ ఫుడ్ డ్రైవ్ చైర్మన్‌లు వ్యోమ్ క్రోతపల్లి, సోహన్ సింగు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఫుడ్ డ్రైవ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న యువ వాలంటీర్ల అంకితభావం, నాయకత్వాన్ని గుర్తించి వారికి ప్రశంసాపత్రాలను తానా నాయకులు అందజేశారు. ఈ కిక్ ఆఫ్‌ను విజయవంతం చేసిన తల్లిదండ్రులకు, యువ వాలంటీర్లకు, చెస్ట్ నట్ రిడ్జ్ హోమ్ ఓనర్స్ అసోసియేషన్‌కు వారి కృషి, సామాజికస్ఫూర్తికి హృదయపూర్వక ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడానికి కృషి చేసిన రాధాకృష్ణ ముల్పూరికి కూడా తానా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.







మిడ్–అట్లాంటిక్ యువ వాలంటీర్లు 5,000 పౌండ్ల ఆహారాన్ని సేకరించి, స్థానిక ఫుడ్ బ్యాంక్‌లకు విరాళంగా ఇవ్వాలని ప్రతిష్ఠాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయడం పట్ల తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి హర్షం వ్యక్తం చేశారు. రాబోయే ఆరు వారాలపాటు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన కోరారు.







# విజయవంతంగా తానా న్యూజెర్సీ హైకింగ్ ఈవెంట్

ఆహ్లాదకరమైన వాతావరణంలో, తానా న్యూజెర్సీ విభాగం నిర్వహించిన హైకింగ్ ఈవెంట్ సౌర్లాండ్ మౌంటెన్ హైకింగ్ ట్రయిల్ హిల్స్‌బరోలో ఘనంగా జరిగింది. వందమందికి పైగా సభ్యులు మరియు కుటుంబాలు పాల్గొని ప్రకృతిలో నడకను ఆస్వాదించారు. ఈ కార్యక్రమం ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, ప్రకృతితో బంధాన్ని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడింది.

తానా నాయకత్వం 'మన యువత–మన వారసత్వం' అనే నినాదాన్ని గుర్తుచేస్తూ, యువత ముందుండి నేతృత్వం వహించినందుకు ఆనందాన్ని వ్యక్తంచేసింది. ఈ తరహా కార్యక్రమాలు అమెరికాలో భారత (తెలుగువాళ్ల) వారసత్వాన్ని, సాంస్కృతిక విలువలను, సేవా కార్యక్రమాలను పెంపొందించడంలో ఎంతగానో దోహదపడతాయని పేర్కొంది

తానా యూత్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి, హైకింగ్ కో–ఆర్డినేటర్ దశరథ తలపనేని పాల్గొన్న అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రతిఒక్కరి ఉత్సాహంవల్లే ఈ కార్యక్రమం విజయవంతమైందని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హైకింగ్ కో–ఆర్డినేటర్ దశరథ తలపనేని, యూత్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి కార్యక్రమంలో పాల్గొన్న తానా లీడర్‌షిప్ ఫౌండేషన్ ట్రస్టీలు శ్రీనివాస్ ఒరుగంటి, సతీష్ మేకా, న్యూజెర్సీ ప్రాంతీయ ప్రతినిధి సుధీర్‌చంద్ నరేపాలేపు, కోశాధికారి రాజా కసుకుర్తిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.









వాలంటీర్లు శ్యామ్‌ప్రసాద్ అంబటి, శరత్ తాటిపాముల, రాజేష్‌బాబు, వినయ్ కూచిపూడి, మధు కుమార్ పరిటాల, రవి చెరుకూరి, నిశాంత్ కొల్లి, భగత్ మారెళ్ల, రవి వోసం, రాజేష్ ముప్పూర్, అరవింద్ పీఠం పల్లి, వెంకట్ ఏట్రింతల, మూర్తి తమ్మినీడి, వసంత్ నాయుడు తన్న, కిరణ్ బాసన, భానుప్రకాష్ నల్లమోతు, వెంకట పుసులూరి, శ్రీనివాస్ కురివెళ్ల, శివప్రసాద్ అతినారపు ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

తానా అధ్యక్షులు నరేన్ కొడాలి, కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ లావు పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, స్థానిక నాయకత్వానికి శుభాకాంక్షలు పంపించారు. కార్యక్రమం అనంతరం ఆహార్ రెస్టా రెంట్‌వారు రుచికరమైన బ్రేక్‌ఫాస్ట్ అందించటం జరిగింది.

# న్యూజెర్సీలో చిత్ర గానలహరి

తానా, కళావేదిక, గుడ్ వైబ్స్ ఆధ్వర్యంలో 'చిత్ర గానలహరి' న్యూజెర్సీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా), గుడ్ వైబ్స్ ఈవెంట్స్, కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో న్యూజెర్సీ రాష్ట్రం, ప్లెయిన్‌ఫీల్డ్ హైస్కూల్ ఆడిటోరియంలో జరిగిన తెలుగు సంగీత విహారం 'చిత్ర గానలహరి' ఘన విజయాన్ని సాధించింది.

పద్మభూషణ్ కె.ఎస్. చిత్ర, గాయకుడు శ్రీకృష్ణ ప్రతిభావంతమైన వాద్యకారులతో కలిసి ప్రదర్శించిన ఈ సంగీత కచేరీ సుమారు 2000 మంది ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆడిటోరియం మొత్తం నాస్టాల్జియా, రాగాలు, భావోద్వేగాలతో నిండిపోయింది.

నాలుగు గంటలన్నరపాటు సాగిన ఈ సంగీత విహారం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. పాత తెలుగు పాటలు, అద్భుతమైన సంగీత సమ్మేళనం, అభిమానుల చప్పట్లు, స్టాండింగ్ ఓవేషన్లతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. చాలామంది ప్రేక్షకులు ఈ కార్యక్రమాన్ని, 'కాలేజీరోజుల్ని గుర్తుచేసిన మధుర స్మృతి'గా పేర్కొన్నారు.

కార్యక్రమం సందర్భంగా పద్మభూషణ్ కె.ఎస్. చిత్రగారికి న్యూజెర్సీ రాష్ట్ర ప్రతినిధులు, ఎడిసన్ నగర మేయర్ శామ్ జోషిగారి చేతులమీదుగా న్యూజెర్సీ రాష్ట్రం, ఎడిసన్ టౌన్‌షిప్ ప్రొక్లమేషన్లు అందజేయడం విశేషం.

తానా కోశాధికారి రాజా కసుకుర్తి మాట్లాడుతూ, "న్యూజెర్సీలో ఈ అద్భుతమైన సంగీత విహారం నిర్వహించినందుకు చిత్రగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఇటీవల డెట్రాయిట్ తానా కాన్ఫరెన్స్‌లో ఆమె ఆరోగ్య కారణాల వల్ల పాల్గొనలేకపోయినా, ఈరోజు ప్రదర్శన ఆ లోటును పూరించింది," అన్నారు.

అలాగే ఆయన కళావేదిక అధ్యక్షురాలు స్వాతి అట్లూరి కళాకారులు, విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు అభినందించారు. గుడ్ వైబ్స్ ఈవెంట్స్ అధ్యక్షురాలు స్రవంతి చుక్కపల్లి అద్భుతమైన సమన్వయంతో కార్యక్రమ నిర్వహణకు అభినందించారు.







కళావేదిక అధ్యక్షురాలు స్వాతి అట్లూరి మరియు తానా బోర్డు సభ్యుడు రవి పొట్లూరి ఈ విజయవంతమైన కార్యక్రమంలో సహకరించిన ప్రేక్షకులు, స్థానిక సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని తానా న్యూజెర్సీ రీజనల్ కో–ఆర్డినేటర్ సుధీర్ నరేపాలుపు, ఎడిసన్ సిటీ కల్చరల్ కో–ఆర్డినేటర్ ఉజ్వల్ కస్తాల, తానా కోశాధికారి రాజా కసుకుర్తి, తానా ఫౌండేషన్ ట్రస్టీలు శ్రీనివాస్ ఒరుగంటి, సతీష్ మేకా, యూత్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి సమన్వయపరిచారు. అలాగే తానా న్యూయార్క్ రీజనల్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస్ భారతవారపు, మిడ్ అట్లాంటిక్ రీజనల్ కో–ఆర్డినేటర్ ఫణి కంతేటి తదితరులు పాల్గొన్నారు.

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావుగార్లు ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తానా బృందానికి, భాగస్వామ్యసంస్థలకు, వాలంటీర్లకు అభినందనలు తెలియజేస్తూ, “తెలుగు కళా, సంగీత పరంపరలను అమెరికాలో ప్రతిధ్వనింపజేసిన తానా గర్వకారణమైన కార్యక్రమం ఇది,’ అని పేర్కొన్నారు.





* నందిని సిధారెడ్డి



***దాశరథి అనగానే అన్నదమ్ములైన కృష్ణమాచార్యులు, రంగాచార్యులు గుర్తుకొస్తారు. వీరిలో కృష్ణమాచార్యులు పెద్దవారు, దాశరథి పేరుతో సుప్రసిద్ధులు. కవిత్వం రాశారు. గజల్లు రాశారు. నైజాం ప్రభువుని ఎదిరించి జైలుపాలయ్యారు. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని నినదించారు. దాశరథి రాసినన్ని వాసిగల సినిమా పాటలు తెలుగు సినీ ప్రపంచంలో అతి తక్కువమంది మాత్రమే రాయగలిగారు. రాసిన ప్రతి పాట ఆణిముత్యంగా భాసిల్లింది. ప్రతి సంవత్సరం దాశరథి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సాహిత్యరంగంలో కృషిచేసినవారికి తెలంగాణా ప్రభుత్వం దాశరథి సాహితీ పురస్కారం అందజేస్తోంది. 22 జులై 1925న జన్మించి, 5 నవంబర్ 1987న మరణించిన దాశరథి శతజయంతి సంవత్సరం ఇది. ఈ సందర్భంగా వారిని స్మరించుకొంటూ ప్రముఖ కవి నందిని సిధారెడ్డి తానాపత్రికకు ప్రత్యేకంగా రాసిన వ్యాసం మీకోసం...***

# అమృతం పంచిన కవి దాశరథి

మానవజీవితంలోని అన్ని రసాలను అపురూపంగా పండించగలిగిన అరుదైన కవి దాశరథి. ఏ వస్తువు తీసుకున్నా ఉత్తమ కళారూపంగా మలిచే భావుకత, సృజనాత్మకత పుష్కలంగా సంతరించుకున్న అద్భుత ప్రతిభ దాశరథికి స్వంతం. తనది 'బహు ఉద్రేక ప్రకృతి' అని స్వయంగా చెప్పుకున్నాడు. ఆ ప్రకృతివల్ల సాహిత్యంలో ఎన్నో శిఖరాలు అందుకున్నాడు. జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించాడు. ఇంటినుంచి మొదలు ఏ వ్యవస్థలోనూ ఒదగలేదు. Art is born in struggle అన్న కాడ్వెల్ వాక్యాన్ని పదేపదే ఉదాహరించాడు. క్షోభలోంచే కళ పుడుతుందని భావించాడు. 'నచ్చని వాటిని ఎదిరించటమే నా సిద్ధాంతం,' అని ప్రకటించుకున్నాడు. ఒకవైపు నచ్చని వాటిమీద తిరుగుబాటు చేస్తూనే మరోవైపు హృదయం పరవశించే స్థితుల్ని ఉన్నతీకరిస్తూ కవిత్వం సృజించాడు. సంస్కృతం తప్ప మాట్లాడవద్దని శాసించిన నాన్న వేంకటాచర్యను ఎదిరించాడు. ఉర్దూ తప్ప మరే భాష నేర్వనివ్వని నిజాం నవాబును ఎదిరించాడు. తెలుగుపద్యాల మాధుర్యాన్ని రాగమయంగా పంచిన తల్లి వెంకటమ్మను ప్రేమించాడు. పన్నులు చెల్లిస్తూ బానిసత్వంలో నలుగుతున్న తెలంగాణ ప్రజానీకాన్ని ప్రేమించాడు. యౌవనంలో బంధువులమ్మాయి చూడామణిని చూసి ఎంత మనసు పడ్డాడో, పోలీస్‌స్టేషన్‌లోంచి తప్పించుకొని పరిగెత్తుతూ దాహం తీర్చిన గిరిజన యువతి సౌందర్యాన్ని కవిత్వీకరించాడు. ప్రకృతిని ప్రేమించాడు. ప్రజలను ప్రేమించాడు. పద్యాన్ని ప్రేమించాడు. పాటను ప్రేమించాడు. తెలుగు సాహిత్యలోకానికి అపూర్వమైన పద్యాల్ని, పాటల్ని అందించాడు. మహత్తరమైన అక్షరాల్ని, అనుభవాన్ని సాధించాడు.

"నా గీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళమ్మున కగ్గిపెట్టెదను," అని గర్జించిన కంఠం దాశరథి. "హృదయం వినా నా దగ్గర ఏ వస్తువు లభింపదు. ఉదయం వినా నా కంటికి ఏ వస్తువు రుచించదు," అని పరవశించే సున్నిత స్వభావం దాశరథిదే.

దాశరథిది స్వచ్ఛమైన మనసు. వీరావేశం ఎంతో ఊహాసౌందర్యం అంత. ధిక్కారం ఎంతో మమకారం అంత. మానుకేశనార్యశాస్త్రి ద్వారా సంస్కృత పాండిత్యం సంతరించుకున్నాడు. సమాజాన్ని ప్రేమించే సంస్కారం

అలవర్చుకున్నాడు. ఉర్దూ టీచర్ జనాబ్ సాబ్ ద్వారా ఉర్దూ పారశీక భాషల లాలిత్యం నేర్చుకున్నాడు. జీవితాన్ని దర్శించే వైవిధ్యం పెంచుకున్నాడు. గజల్ రుబాయిల మీద పట్టు సాధించాడు.

ఏ పొలమున నిరుపేదకు దొరకదొ తిండి
ఆ పొలమున పంటను కాల్చేయండి

ఇక్బాల్ ఉర్దూ కవితను తెలుగుచేసి ప్రజా ఉద్యమాలకు అన్వయించాడు.

ప్రతిది సులభమ్ముగా సాధ్యపడదు లెమ్ము
నరుడు నరుడౌట దుష్కరము సుమ్ము

గాలిబ్ తాత్వికతను అనువదించి మానవ జీవితానికి అన్వయించాడు.

దాశరథి బలం పద్యంలో ఉందని చాలామంది విమర్శకులు విశ్లేషిస్తారు. నిజమే, ఆయన పద్యధార ప్రత్యేకం. 'ముసలినక్కకు రాచరికంబు దక్కునే,' అన్నా పద్యంలో ఒదిగించగల ప్రావీణ్యం తనది. పద్యం నడిపినట్టు దాశరథి నడువడు. తాను పలికినట్టు పద్యం నడుస్తుంది. కొందరికే సాధ్యమైన ప్రతిభ దావరథి సాధించాడు.

తెలుగు కవిత్వానికి గజల్, రుబాయి ప్రక్రియలు పరిచయం చేసింది దాశరథే. ఉర్దూలో గజల్‌కు విశిష్టమైన స్థానం ఉంది. గజల్ అంటే గానంతో కూడిన శృంగారాత్మక భావకవిత. అంగారం, శృంగారం రెండూ దాశరథికి బహు ఇష్టం. రెండూ భిన్న విషయాలే అయినా సమంగా స్వీకరించి సమర్థించుకున్నాడు దాశరథి. సమర్థవంతంగా రచించాడు. అందాల పూలతోటగా అభివ్యక్తించాడు.

రమ్మంటె చాలుగానీ రాజ్యాలు
విడిచిరానా
నీ చిన్నినవ్వుకోసం స్వర్గాలు
గడిచిరానా

ప్రణయ భావుకుడి శృంగార పరవశాన్ని దాశరథి చిత్రించాడు. ప్రియురాలి నవ్వుకోసం ప్రేమికుని ప్రకటన అది. ప్రేమ అన్న తర్వాత అలకలు సహజం.




ఎంత తియ్యని పెదవులే ఇంతి నీవి
తిట్టుచున్నను నీ నోట తీపి కురియు

అమితంగా ప్రేమించిన భావుకుడికి తిట్లు కూడా తీపి కురుస్తున్నట్టుంటాయట.

అటువంటి మరో కవితారూపం రుబాయి. రుబా అంటే నాలుగు. అరబ్బీలో నాలుగు పంక్తులకు రుబాయి అని పేరు. లోతైన తాత్విక భావన. ఫారసీలో ఉమర్ ఖయ్యామ్ రుబాయికి ప్రసిద్ధుడు.

మట్టి అంటిందని స్నానం చేస్తాం
పాపం అంటిందని దానం చేస్తాము
మనిషిని ఆఖరుకు తనలో దాచుకునేది
మట్టే అనే మాటను మరుస్తాము

*

దాశరథి బలం పద్యమైతే పాట ఆయన ప్రాణం. పాటకోసమే పరితపించాడు. వేల పాటలు సృజించాడు. సినిమా మాధ్యమం ఆబాలగోపాలానికి అందుబాటులో ఉంటుంది. ఆ మాధ్యమం ద్వారా ఏది అందించినా అది కోట్లాది ప్రజలకు చేరుతుంది. అందులో ఆ ఘనత ఉందని గ్రహించాడు. సినిమా పాటల ద్వారా విశేషమైన ఘనత సంపాదించుకున్నాడు.

1961లో వాగ్దానం చిత్రం ద్వారా దాశరథి సినీ రంగ ప్రవేశం చేశాడు. అక్కినేని నాగేశ్వరరావు ద్వారా దుక్కిపాటి తోడ్పాటుతో ఇద్దరు మిత్రులు సినిమాకోసం ఖుషీఖుషీగా నవ్వుతూ చలాకి మాటలు రువ్వుతూ హుషారుగొలిపేవెందుకు నిషా కనులదానా... అనే పాట రాశాడు. సంగీత దర్శకుడు సాలూరు రాజేశ్వరరావు బాణీ ఇచ్చిన కొద్దిసేపట్లో ఖవ్వాలి పద్ధతిలో పాట రాసి అందరినీ అబ్బుర పర్చాడట. అంత అలవోకగా పాట కూర్చటం దాశరథి ప్రత్యేకత. ఇది తొలి గీతమైనా ఆత్రేయ దర్శకత్వంలో వాగ్దానం తొలుత విడుదలవ్వటం వల్ల నా కంటిపాపలో నిలిచిపోరా, నీవెంట లోకాల గెలువనీరా... పాట దాశరథి తొలి సినీగీతంగా ప్రచారం



***నందిని సిధారెడ్డి కవి, కథకుడు, వ్యాసకర్త, నవలా రచయిత. వీటికితోడు పాటలు రాశారు. ఎనిమిది కవితాసంపుటాలు, రెండేసి కథాసంపుటాలు, వ్యాససంపుటాలతోపాటు ఒక నవల, ఒక పాటల సంపుటి ప్రచురించారు. తెలంగాణ ప్రాంతంలో మారుమ్రోగిన నాగేటి చాళ్లల్లో నా తెలంగాణ పాటకు 'జైబోలో తెలంగాణ' సినిమా ద్వారా నంది పురస్కారం లభించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావనంతరం ఏర్పడిన తెలంగాణ సాహిత్య అకాడెమికి తొలి అధ్యక్షులు. అనేక పురస్కారాలు అందుకున్నారు.***

పొందింది. దాశరథికి అమిత ఖ్యాతి ఆర్జించి పెట్టిందీ గీతం.

దాశరథి సినీగీతాలకు తెలుగు సినిమా ప్రపంచం హారతిపట్టి ఆహ్వానించింది. దాదాపు రెండువేలకు పైగా సినీగీతాలు రచించి సినీచరిత్రలో తన స్థానం పదిలపర్చుకున్నాడు. రసాత్మకత జాలువార్చే సమ్మోహనశక్తి ఉండటంవల్ల పాటలు ప్రజాదరణ పొందాయి.

శృంగారం పండించటం దాశరథికి తెలుసు. భక్తిరసం పండించటమూ తెలుసు. భువిలోన మల్లియలాయె – దివిలోన తారకలాయె నీ నవ్వులే... అంటాడు రాశాను ప్రేమలేఖలెన్నో... అనే గీతంలో. ప్రియురాలి నవ్వులు భువిలో మల్లియలుగా ఆకాశంలో తారలుగా విరబూశాయని వర్ణించాడు. తనివి తీరలేదే నా మనసు నిండలేదే... అనే గీతం చిన్న సినిమా అయినా పెద్ద కీర్తి తెచ్చిపెట్టింది.

భక్తిపాటలకూ దాశరథి ప్రసిద్ధి. భక్తిపాటల్లో సైతం తనదైన ముద్ర స్థిరపర్చాడు.

కలవారినేగాని కరుణింపలేడా – నిరుపేద మొరలేవి వినిపించుకోడా... అంటూ, కన్నీటి బతుకులు కనలేనినాడు స్వామి కరుణామయుడన్న బిరుదేల నమ్మా... అని అలివేలుమంగమ్మనే అడుగుమని చెప్పటం భక్తిసామాజిక భావావేగానికి పరాకాష్ఠ.

భక్తిపాటలకు మాత్రమే కాదు, వీణపాటలకు సైతం దాశరథి ప్రత్యేకమే. మదిలో వీణలు మ్రోగే..., నీవులేక వీణ పలుకలేనన్నది..., పాడవేల రాధికా... వంటి వీణ పాటలు దాశరథివే. అన్నాచెల్లెళ్ల అనురాగం దాశరథే రాయాలి. అమ్మ గొప్పతనం దాశరథే రాయాలి. మీనా సినిమాలో పెళ్లంటే నూరేళ్లపంట... పాటలో, మంచీచెడు తెలిసి కూడా చెప్పలేనివారు ఎవ్వరికీ పనికి రారు ఏమీ చేయలేరు..., మనిషి విలువ పెరిగేది ధనం వలన కాదు – ప్రేమించే హృదయానికి పేదతనం లేదు... అంటూ జీవనసత్యాన్ని ఆవిష్కరించాడు.

మూగమనసులు సినిమాలోని గోదారి గట్టుంది గట్టుమీన సెట్టుంది... పాటలో పిట్ట మనసు పిసరంత యినా పెంపంచమంతా దాగుంది, అంతు దొరకని నిండుగుండెలో ఎంత తోడితే అంతుంది... అని అమాయక స్త్రీ హృదయపు లోతులు వర్ణిస్తాడు.

రాము సినిమాలో మంటలు రేపే నెలరాజా ఈ తుంటరితనమూ నీకేలా... అనే పాట ఉంది. విచారంతో కుమిలిపోతున్న మానవ స్వభావాన్ని చిత్రిస్తూ దేవుడ్ని నిందించలేక అంటాడు. మదిలో శాంతి లేనపుడు ఈ మనిషిని దేవుడు చేశాడు – సుఖమూ శాంతీ ఆనందం నా నొసటను రాయుట మరిచాడు... అన్నాడు. ఊరటలో అశాంతి. అశాంతిలో ఒక ఊరట. ఊహలో ఉద్వేగమంతా వ్యక్తీకరించాడు. బహుశా దాశరథి లోపలి ఆవేదనే పాట రూపం పొంది ఉంటుంది. సుఖమూ శాంతీ ఆనందం లేని జీవితం దాశరథిది. పాట మోహంలో బంగారంలాంటి ఆకాశవాణి ఉద్యోగం వదులుకున్నాడు. అయినా ఎక్కడా ఆశ వదులుకోలేదు. ఆదర్శం వదులు కోలేదు. ఆవేశం, కవితావేశం జార విడుచుకోలేదు.

ప్రపంచానికి ఆదర్శం నేర్పాడు. అమృతం పంచాడు. అది కవితామృతం. "అమృతానికి ఆమ్రేడితం కవిత్వం. అది తెలియక దేవతలు, దానవులు కొట్టుకున్నారు. మానవులు అది తెలుసుకొని కవిత్వాన్ని ఆస్వాదిస్తున్నారు," అని వల్లించాడు దాశరథి. తన జీవితం ఆసాంతం కవిత్వాన్నే ప్రేమించాడు. పంచాడు. ఆస్వాదించాడు.

www.techinsuranceinc.com

TIA
TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

HEALTH INSURANCE FOR CORPORATIONS

VISITORS INSURANCE

BUSINESS INSURANCE

COMMERCIAL PROPERTY INSURANCE

# PROTECT THE THINGS THAT MATTER MOST!




**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com



(512) 917-8686
Fax:1-512-829-3488
murali@techinsuranceinc.com

Contact Us: 10000 Gattis School Rd Unit 250,
Round Rock ,TX,78664



మునిపల్లె రాజుగా ప్రసిద్ధుడైన కథారచయిత మునిపల్లె బక్కరాజు. పుట్టింది, పెరిగింది గుంటూరు జిల్లాలో (16 మార్చి 1925-24 ఫిబ్రవరి 2018). భారత రక్షణశాఖలో పనిచేశారు. ఆకాలంలోనే 'బిచ్చగాళ్ల జెండా' వంటి కథలతో ప్రాచుర్యం పొందారు. పదవీ విరమణ అనంతరం హైదరాబాదులో స్థిరపడ్డాక విరివిగా రచనలు కొనసాగించారు. నాలుగు కథాసంపుటాలు ప్రచురించారు. 2006లో వీరి కథాసంపుటి 'అస్తిత్వనదం ఆవలి తీరాన' కథాసంపుటికి కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కారం లభించింది. వీరి నవల పూజారి ప్రముఖ దర్శకులు బి.ఎన్. రెడ్డి 'పూజాఫలం' సినిమా నిర్మించారు. కొన్ని వ్యాసాలు, కవితలు రాశారు. వీరి కథల్లో 'సవతికొడుకు' అత్యుత్తమమైన కథగా భావిస్తారు. వీరి శతజయంతి సంవత్సరం సందర్భంగా ఈ కథను ప్రచురిస్తున్నాం.



అంతకుమించి బ్రిటిషు కాలంనాటి పెద్దపెద్ద వృక్షాలు. భవనం గూడా కలోనియల్ తరగతిదే, అతి విశాలమైన వరండాలు, రాబర్ట్ క్లైవ్ కాలంనాటి మూడడుగుల వ్యాసంగల కోటలు కట్టిన సున్నపుస్తంభాలు చూచేవాళ్లకు ఇట్టే అర్థమైపోతుంది.




చెట్ల వెనక టెన్నిస్ కోర్టులో కెప్టెన్ తివారి (టిక్స్), నారాయణన్ (నిక్స్) సింగిల్స్‌లో ఉన్నారు. వరండాలో కారమ్స్ ముందు కూచున్న రస్తోగి (రాట్స్), పూరీ (పికిల్స్) మధ్య మధ్య హుషారుగా కేకలేస్తూ తమ ఆటకన్నా వాళ్ల ఆటనే తిలకిస్తున్నట్టున్నారు. దాదాపు అందరికీ ఏదో ఒక ముద్దు పేరు. యాభై వయసులో పడ్డ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జగన్నాథ్ కూడా ఈ కుర్రకారుకు జిమ్మీ. అయితే ఆయన ముందు అనరు.

మేజర్ మూర్తి రెజిమెంటు ఆటస్థలాల నుంచి అప్పుడే తెల్లషర్టు, షర్టుమీది మట్టి మరకలతో వచ్చాడు. జవాన్ల గేమ్సులో చాలా ఆసక్తి చూపుతాడు. ఆ సాయంత్రం వాలీబాల్, ఫుట్‌బాల్ ఆటగాళ్ల సెలెక్షన్లు జరిగాయి. చాలా సీనియర్ అయిన మేజర్ మూర్తికి ఇటువంటి బాధ్యతలు అదనంగా పడుతుంటాయ్. స్వతహాగా మంచి ఆటగాడు.

ఆ నెలకు మెస్ సెక్రటరీ కావటం వల్ల గబగబా హెడ్ కుక్‌కు, మసాల్జీకి, బేరర్లకు, బాయిస్‌కు మెనూ గురించి కొద్ది చర్చ తర్వాత ఆజ్ఞలు జారీ చేశాడు. అదీ గాక ఆ రాత్రి మెస్ డిన్నర్ నైట్. రెజిమెంటల్ ఆఫీసర్లు కుటుంబాలతో సహా వస్తారు. సైనికాచారం ప్రకారం- పెళ్లి అయి కుటుంబాలతో క్వార్టర్సులో ఉంటున్న ఆఫీసర్లు కూడా మెస్‌లో సభ్యులే. డిన్నర్ తర్వాత ఫిలిం షో ఉంది. కమాండింగ్ ఆఫీసర్ పెద్ద కూతురు లీలా జగన్నాథ్ సెలెక్టు చేసిన అర్థంపర్థం లేని వ్యాపార సినిమా లంటే అందరికీ మంటే. ఈమాటు కెప్టెన్ దేవ్‌గుణ్ సబ్ టైటిల్స్ ఉన్న ఒక రష్యన్ పిక్చరు పేరు చెప్పి మొత్తంమీద దాన్ని రప్పించాడు. ఆర్ట్ ఫిలిమ్స్ అంటే తనకూ ఇష్టమే. నిజానికి రెజిమెంటల్ ఫిలిమ్ క్లబ్బుకు, మెస్ లైబ్రరీకి తనే సెక్రటరీ. అయినా, దేవ్‌గుణ్ అభిరుచులు చాలా ఉదాత్తమమైనవని అనుకొంటూ వుంటాడు. అటువంటి

మూర్తికి మాత్రం ముద్దు పేర్లుండవా? పూర్తి పేరు దక్షిణా మూర్తి కావడంవల్ల డెక్కన్స్. లైబ్రరీ పుస్తకాల పురుగుగా బుక్‌వర్మ్.

రష్యన్ చిత్రం చాలా అద్భుతంగా ఉంది. మొత్తం వంద నిమిషాలే. వేరా పనోవా కథ సిస్టర్స్. కథ, నటన, ఛాయాగ్రహణం అద్వితీయం అన్నారందరూ. కల్నల్ తన భుజం తడితే, తను దేవ్‌గుణ్‌ను సెభాసన్నాడు! ఎందుకో మూర్తి ఆలోచనానిమగ్నుడైనాడు. ఎందుకో ఏమిటి అది తన జీవితంలో కొన్ని ఘట్టాలను చిత్రించి నట్లుంది. కాకపోతే అందులో గాల్యా అనే యువతిది ప్రధానపాత్ర. గాల్యా బదులు మూర్తి అనే యువకుడైతే జీవితం అంతా ఒకటే.

గాల్యా సుకుమారమైన బాల. తల్లి మరణంతో జీవితంలో విషాదఛాయలు. తండ్రి గొప్ప భావుకుడు. తననెంతో గారాబం చేసేవాడు. కూతురు సంరక్షణకు ఆడదిక్కు కావాలని మళ్లీ పెళ్లి చేసుకొన్నాడు. అదే అతను చేసిన తప్పు.

ఈ సవతితల్లి లావుగా చామనఛాయతో ఉండేది. సోమరిపోతు. ఇంట్లో అడుగుపెట్టటమే తరువాయి, తనకు అన్ని పనులూ పురమాయించింది. మామూలు పనులుగాదు, మొరటు పనులు. తన వయసుకు మించినవి. ఇల్లంతా చిందరవందర. తను శుభ్రంగా ఉండదు, ఇతరులను ఉండనివ్వదు. మొదట్లో తండ్రి మందలించ డానికి పూనుకొన్నాడు. తర్వాత వరుసగా పిల్లల్ని కనటం ప్రారం భించింది. తండ్రి మారిపోయాడు. తనను తిట్టినా, కొట్టినా ఉదాసీనంగా ఉండి పోయేవాడు.

గాల్యాకు స్కూల్లో మంచి మార్కులొచ్చేవి. స్టేజిమీద నాటకాల్లో పాత్రలు ధరించేది. తన టీచర్ ఎలిజబెత్ ఆండ్రేయెవనా ప్రోత్సాహం ఎంతో ఉండేది. స్కూలు లైబ్రేరియన్‌కూ తనంటే ప్రాణమే. ఎన్ని అడ్డంకులెదురైనా హైస్కూలు చదువు పూర్తిచేసింది. సవతి తల్లికి తనిక చదవటం ఇష్టంలేదు. తండ్రికి మాత్రం రహస్యంగా ఇష్టమే. ఈ మురికికూపం నుంచి బయటపడాలి. టీచర్ ప్రోత్సాహంతో సియెరోఫోల్ పట్నం వద్ద చిన్న గ్రామం నుంచి మాస్కోలో థియేటర్ స్కూలుకు బయలుదేరు తుంది. అయితే ఒక్కటే విచారం. సవతి చెల్లెలు తన లాగా అందమైనది, శ్రద్ధగలది. ఇక్కడి పెంపకంతో తన సవతి తల్లి మొరటు బుద్ధులన్నీ అబ్బుతాయనే దిగులు, విచారం. అయినా ఈ పీడకలలకు దూరం కావాలి.

మాస్కోలో గాల్యా సహజ ప్రజ్ఞ, ఉపజ్ఞ, నటనా కౌశలం మంచులో పుష్పంలాగా విచ్చుకొన్నాయి.

అయినా గుండెలో ఏదో చిన్నముల్లు గుచ్చుకొన్నట్లు వేదన. తండ్రి తాగుడుకు బానిస కావటం తను చూసింది. అప్పుడప్పుడు సవతితల్లి కూడా అతనితో కూర్చునేది. ఇక తన సహోదరి కాకపోయినా, సవతి తల్లి కూతురే అయినా ఆ పిల్ల భవిష్యత్తేమిటి?– అనేదే ఆ ముల్లు.

గాల్యా ఉత్తమ పాత్రలు ధరించింది. పెద్ద జీతం అందుకొంటున్నది. ఒకటి రెండు సినిమాల్లో కూడా నటించింది. స్టేజి నుండి వెండితెరకు వలసపోవాలని తనకు లేదుగాని తప్పనిసరి అయింది. స్టేజి ఉత్సవాలకు విదేశాలకు వెళ్లి కొన్ని నెలల తర్వాత తిరిగి వచ్చింది. వచ్చినరోజునే మూడు నెలల క్రిందటి చెల్లెలు జాబు చూచింది. 'తండ్రికి లివర్‌లో అల్సర్. అశ్రద్ధ చేశాడు. చివరకు ఆపరేషన్ టేబిల్ మీదే చనిపోయాడు. తనని చూడాలని తహతహపడ్డాడు.'

ఆ మురికికూపం, ఎర్రటికళ్లతో శాండోలాగా తన సవతి తల్లి. తనను రక్షించ లేని తండ్రి మరణం. పీడకల తిరిగి దర్శనం. ఎట్లయితేనేం, తండ్రి సంవత్సరీకానికి స్వగ్రామానికి విమానంలో బయలుదేరింది. చెల్లెళ్లకూ, సవతి తల్లికి చిన్నచిన్న బహుమతులు. రిటైరైన టీచరుకు, లైబ్రేరియనుకు, గ్రంథాలయంలో పుస్తకాలు అడ్డు చెప్పకుండా తన చెల్లికి ఇవ్వమని లైబ్రేరియన్‌తో అప్పటి తన చివరి సంభాషణ. ఆ పిల్ల చదువుతున్నదోలేదో ఈ పదేళ్లూ. అయినా తన అవమాన పరంపరల బ్రతుకుతో, ఈ విషయాలు పట్టించుకోదగినవిగా అనిపించక మెదడు పొరల్లోకి నెట్టేసింది.

గాల్యా తండ్రి సమాధికి మోకరిల్లింది. తన పాత టీచర్ను దర్శించింది. లైబ్రేరియనయితే లేదు. సవతి తల్లిలో మార్పేమీలేదు. తనకన్నా తన బహుమతు

లంటేనే ప్రేమ చూపింది. ఆ రాత్రి చెల్లెలు తన మంచం మీదనే పడుకొన్నది. తెల్లవారుఝూముదాకా ఎడతెగని మాటలు. తండ్రి చివరిరోజులు, స్కూలు, ఇంట్లో పరిస్థితులు, పర్యాటకులు వచ్చినప్పుడు ఇల్లద్దెకిచ్చి తామంతా సావడిలో కాపురం. చెల్లెలి భవిష్య ఆలోచనలు. గాల్యాకు చెల్లెలి మాటలతో పాత ద్వేష మంతా చెదిరిపోయింది. బీటలు వారి ఇప్పటికే మొరటు తేలుతున్న చెల్లెల్ని– ఈ నరకంలో ఇంకా ఉంచితే జరగనున్నది ఊహించింది. తనతో మాస్కోకు పయనం కట్టించాలి. అక్కడే చదివి సారస్వతంలో పెద్ద డిగ్రీ తీసుకొని, లెక్చరర్ కావాలి. సాహిత్యమంటే చెవి కోసు కొనే చెల్లికి అన్యాయం జరగకూడదు– అని నిశ్చయించు కొంటుంది.

'సినిమా అయిపోయిందిగాని తన జీవితం ప్రారంభమైంది,' అనుకొంటూ తన గదిలోకి వెళ్లిపోయాడు మేజర్ మూర్తి. నిద్రపట్టలేదు. మెస్‌కు అనుబంధించి ఉన్న అయిదారు గదుల్లోను తనతోటి ఆఫీసర్లు గాఢనిద్రలో ఉన్నారు. నిశ్శబ్దం కూడా తనను నిద్రపోనీయలేదు.

*

రెజిమెంట్‌లో ముద్దుపేర్లకు తోడు మేజర్ మూర్తికి మిలిటరీ హాస్పిటల్‌లో ఇంకో నిక్‌నేమ్ ఉంది. స్పెషలిస్టు సర్జన్ కల్నల్ కళ్యాణరామన్, ఆఫీసర్ కమాండింగ్ బ్రిగేడియర్ ధావన్ అతన్ని బబుల్స్ అని పిలుస్తుంటారు. కళ్యాణరామన్‌తో తమిళంలోను, ధావన్‌తో డోగ్రీభాష లోను జోకులు వేయగల తనది బహుభాషా జ్ఞానం అను కొనేవాడు. నిజానికి తనకు హిందీలో అన్ని ప్రాంతీయ నుడికారాలు తెలుసు. ఖడీబోలీ, మాగధీ, మైథిలీ, రాజస్థానీ, పహాడీ. మిలటరీ డాక్టర్లు అందు కోసం కాదు ఆ టైటిల్ ఇచ్చింది. తన కుడి కణత మీద మిల్లీమీటరు లోతుగల గాయాల మచ్చలు రెండుండేవి. ఇప్పుడయితే అవి గ్రాఫింగ్ కింద మాయమైనాయిగాని, తను సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పరీక్షలో నెగ్గి, మెడికల్ బోర్డు ముందు అలహాబాద్‌లో పదేళ్ల క్రితం నిలబడినప్పుడు పెద్ద సమస్యనే తెచ్చిపెట్టాయి. ఆ దెబ్బల ప్రభావం మెదడు మీద కూడా ఉండవచ్చని బోర్డులో ఒక స్పెషలిస్టు మళ్లీ డీటెయిల్డ్ టెస్టులకు పంపించాడు. తనకు శరీరమంతా చెమటలు పోసినై, తన భవిష్యత్తు ఇక చీకటే అనుకొన్న ఆ క్షణాలు.

చివరికవి ఆటల్లో చిన్ననాటి స్వల్పగాయాల కింద తేల్చేశారుగాని, వాస్తవాని కవి తన సవతితల్లి వంట చేస్తూ, చేతిలో ఉన్న పాత్రలు దింపే పట్కారును తన మీద బలంగా విసిరినప్పటివి. రక్తం కారింది తెలుసు. మూర్ఛపోయింది తనకు తెలుసునా? తెలీదు. అయిదేళ్ల సవితితమ్ముడు ఆ రక్తం చూసి చేసిన ఆర్తనాదం– 'నాన్నా, అన్నయ్య చచ్చిపోయాడు.' తనకు తెలివి తెప్పించిన నాదం. ఆర్తి! అదీ తన జీవితం, తన బాల్యం, కౌమారం, ఆర్తి, ప్రార్థన. అందుకే శబ్దం తనను మేల్కొలుపుతుంది. నిశ్శబ్దం నిద్రపోనీయదు. చిన్న అలలలాంటి ఆ మచ్చల జంట బుడగలు.

జీవించటానికి యుద్ధం చేయాల్సిందేనని, భయ పడవద్దని నేర్పిన బబుల్స్. తను కుంగిపోయినప్పుడు, ఏకాంతంలో కుమిలిపోయినపుడు, తను ఖండఖండా లుగా విడిపోతున్నాననిపించినపుడు, భయపడినపుడు రాబోయే జీవనగతిని ఆలోచించినపుడు జుట్టులో వేళ్లు పోనిచ్చి ఆ గాయాల్ని తడుముకొంటే ఎంతో శక్తిని, జ్ఞానాన్ని పొందేవాడు. జ్ఞాపకాలు వెనక్కి తరిమినప్పు డల్లా జుట్టులోకి వేళ్లు పోనిచ్చుకొంటాడు. తను రెండవ డిఫెన్స్ కోర్సు పూర్తి చేసిందాకా ఆ అలవాటు ఉండేది. మధ్యలో ఎప్పుడు తప్పిపోయిందో, మళ్లీ ఈ రాత్రి హఠాత్తుగా వచ్చింది. ఒక ఆర్తనాదం గూడా– ఒక పసివాడి గొంతు– 'నాన్నా అన్నయ్య చచ్చిపోయాడు!' తెల్లవారుఝూమున తిరిగి అకాలంగా మెలకువ.

రేపు ఫోను చేసి మిలిటరీ హాస్పిటల్‌కు వెళితే మంచిదేమో. ఆ నాన్న చనిపోయినపుడు తనకు తెలియదు. ఆ ఆర్తనాదం బాలుడి సంగతీ తెలియదు. తెలిసిందీ, చేతనలో ఉన్నదీ సవతితల్లి పెంపకం. పద్మాసనంలో కూచొని యోగం చేస్తున్న అమ్మ రూపం పొగ వెనుక వస్తువు. పద్మాసనంలోనే అమ్మ అంతిమ శ్వాస విడవటం గూడా లీలగా గుర్తు. ఒకసారి తను

కోర్సులో ఉన్నప్పుడు ఆర్మీ సైకియాట్రిస్టును సంప్రదించాడు. అమ్మ మరణం గురించి, తన చిన్ననాటి అనుభూతుల్లోంచి తొంగి చూసిన రూపాన్ని గురించి. 'నువ్వు పెళ్లి చేసుకో. నీ భార్యలో తల్లి మళ్లీ కనబడుతుంది,' అని సలహా ఇచ్చాడు. తను చేసుకోబోవటం లేదు.

ఎవర్ని చేసుకోవాలి? లీలా జగన్నాథ్‌నా? తనంటే ఎంతో మోజు కనబరుస్తుంది. కల్యాణరామన్ చిన్న సోదరినా? తనకు శిలప్పదికారం తమిళ కావ్యం మీద లెక్చర్లిస్తుంది. అల్మోరా వద్ద తను చూసిన పహాడి కన్య మేజర్ నౌతియాల్ మరదల్నా?

సినిమాలో గాల్యా తను. ఆమెకు ఎలిజబెత్ ఆంద్రేయెవనా ఉంది, దీపం చూపేందుకు. తన దీపం జోషీమఠ్‌లో, హిమాలయాల్లో నారాయణ్ దత్తు జోషి. బదరీనాథ్ యాత్రామార్గంలో మూడు యుగాల పాప పుణ్యాలను వీక్షిస్తున్న త్రియుగ నారాయణుడి మందిరం ముందు కన్పించి, చలికి తన శాలువా కప్పిన గురువు, పితృసమానుడు. ఆయనా లేడిప్పుడు! అసలు తను హిమాలయాలెందుకు వెళ్లినట్లు? చేతిసంచిలో తన మెట్రిక్యులేషన్ పుస్తకం. నిక్కరు, పైన తువాలు. చెప్పులు లేని కాళ్లు. రిషికేశ్‌లో కట్టిచ్చిన మఠం చపాతీలు. గుండెలో కొండంత బలం. యుద్ధంలో పలాయనం చేసిన పిరికివాళ్లున్నారు. ప్రేమలో పలాయనం చేసిన వాళ్లూ ఉండవచ్చు. ఈ దురంత, నిశిత స్మృతుల నుంచి పారిపోగల శక్తి ఎవరికీ ఉండదేమో. లైబ్రరీలో స్విచ్ వేసి పుస్తకం తెచ్చుకొన్నాడు.

*

సైనిక సర్వీసులో అందరికీ సాంవత్సరిక సెలవులుంటాయి. జవానుగాని, ఆఫీసరుగాని రెండు నెలల దాకా స్వగృహానికి, స్వంత గ్రామానికి ఫ్రీ వారంటు. ఇంకో సంవత్సరం కన్సెషనల్ వారంటు. సెలవులు గడపటానికా సంవత్సరం స్వగృహానికే వెళ్లక్కర్లేదు. ఏ ప్రదేశానికైనా వెళ్లొచ్చు. ఎల్.టి.సి.- అంటే లీవ్ ట్రావెల్ కన్సెషన్.

మేజర్ మూర్తి ఎప్పుడూ ఇరవైరోజులకు మించిన సెలవు తీసుకొన్న రివాజులేదు. డ్యూటీ... డ్యూటీ... డ్యూటీ. తనకు ఇల్లేది? స్వగ్రామం ఏది? లైబ్రరీలో పుస్తకాలన్నీ తన మిత్రులు, ఆప్తులు! పరీక్షలకు చదివే ఏ ఆఫీసరయినా, సందేహాలతో తనను సమీపించినపుడు అలెగ్జాండర్ ది గ్రేటు- యుద్ధం నుంచి మొన్న మొన్నటి బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం వరకు అనర్గళంగా అన్ని విన్యాసాల్ని గురించి, యుద్ధతంత్రాల గురించి ఉపన్యసించగలడు. లంగ్డా తైమూర్, బాబర్, చెంఘిజ్‌ఖాన్, నెపోలియన్, వెలింగ్‌టన్, రోమెల్, ఐసెన్‌హోవర్, ఝుకోవ్, కోర్నికోవ్, మన ఫీల్డ్ మార్షల్ మానెక్ షా వరకూ. నెపోలియన్, మార్షల్ మురాట్, జీన్ బాప్టిస్ట్- ఫిరంగిదళ విన్యాసాల్లో నిపుణులు. వీళ్లందర్నీ తలదన్నినవాడు రష్యన్ మార్షల్ ఝుకోవ్. బెర్లిన్‌మీద ఎర్ర పతాకం ఎగరేసినవాడు. వీళ్లను గురించి తను ఇన్‌స్ట్రక్టర్‌గా ఉన్నప్పుడు ఇచ్చిన క్లాసులు కొన్ని టేప్ చేయటం విశేషం కాదు. ఇజ్రాయెల్ చిన్నదేశం అయినా సైన్యును, ధైర్యాన్నీ ఆయుధతంత్రంతో రంగరించి పోసి, గెలిచి, ఓడిన అన్ని యుద్ధాల గురించి అతను చెప్పుకోదగ్గ స్పెషలిస్ట్.

*

అమ్మ చనిపోయిన ఆరునెలలకే నాన్నకు కొత్త పెళ్లి చేశారు. ఎవరోగాదు, తన మేనమామే. అతని ఆంతర్యం తెలియదు. నాన్న చీట్లపేకలో కరిగిస్తున్న ఆస్తిని రక్షించు కోగలదనా? తన పాలనకా? అప్పటికే తను హైస్కూలు అంచులమీద ఉన్నాడు. పిన్ని- తన సవతి తల్లి- పెళ్లి నాటికే ముప్పై ఏళ్ల పడుచు. బహుశా రిక్తమైన తన యౌవనపు ముద్దుముచ్చట్లు తిరిగి రాలేనివని తెలిసిన ప్రౌఢ కాబోలు. తన బతుకులో ఈ బాలుడే నిప్పులు పోశాడనుకొన్నదేమో! తను- సవతిబిడ్డే కాదు, జన్మ శత్రువైపోయాడు. కొత్తలో మానేసిన చీట్లపేక నాన్నకు నిద్రనిచ్చే పలాయనమంత్రం.

కొన్నాళ్లు ఆమె తిట్లను వినిపించుకొనేవాడు కాదు తను. రోజుకు పదిసార్లు కాఫీ తాగేది. కుంపటిమీద, సన్నని నిప్పు సెగమీద డికాషన్ తయారుగా వుండేది. కాఫీపొడరుకు ఎక్కువ ఖర్చో, చీట్లపేక ఓటముల్లో ఎక్కువ నష్టమో- నాన్నకే తెలియాలి. భయంతో తనతో మాట్లాడటం తగ్గించివేశాడు. పిన్ని ముందుంటే తనవంక కన్నెత్తి కూడా చూసేవాడు కాదు.

కష్టంమీద ఆ మరు సంవత్సరమే కవల పిల్లల్ని కన్నది. ఇద్దరూ పోయారు. 'ఈ ముదనష్టపు వెధవే అంతకూ కారణం.'

గిన్నెలు తోమించింది. కళ్లాపి చల్లించింది. ఎందుకూ తను చింతించలేదు. క్రాఫు చేయించుకోవ టానికి డబ్బులడిగినందుకు దెబ్బలు. ఆ మరు సంవ త్సరమే ఇంకో కాన్పు. తనకప్పుడు డబుల్ ప్రమోషన్ వచ్చి హైస్కూల్లో చేరాడు. ఒక్కటే నిక్కరు. చంకల కింద చిరిగిన చొక్కా. ఎండలో కుక్కిమంచంలో పడుకొని క్లాసులో లెక్కలన్నీ జ్ఞాపకం చేసుకొంటుంటే, వెంటనే పలకలేదని చీపురుతో సన్మానం. తనకెప్పుడూ తలంట లేదు. పండగలకు తమ్ముడితోపాటు కొత్తగుడ్డలు తన కుండవు. 'దరిద్రపు వెధవా, శనీచరుడా!'

అట్లా జీవితయుద్ధానికి పిన్ని తనను తయారు చేసింది. అప్పుడైతే తనే శత్రువుతోనూ పోరాడుతున్నట్లని పించేదిగాదు. తనతోనే తన పోరాటం. లెక్కలతో, బ్రతుకుతో, ప్రతిరోజూ, ప్రతిక్షణమూ. నిజంగా తను సైన్యంలో చేరి శత్రువుతో చావుబతుకుల యుద్ధం చేస్తానని అనుకొన్నాడా? కాని ఎప్పటికైనా గెలుపు తనదే నన్న ఉద్వేగభరితమైన తలపులు. కణత నుండి రక్తం కారిన క్షణాల్లో తమ్ముడి ఆర్తనాదం విన్న తర్వాత ఆ నమ్మకం– పనలు పనలుగా పేనుకోటం.

తను ఓడిపోడు, ఎన్నటికీ.

స్నేహితుల ప్రోద్బలంతో, గాయం నయం కాగానే మేనమామ ఇంటికి పయనం. పుస్తకాలే తన తోడు. ఆయన ముభావంగా ఊరుకొన్నా, భార్య మూతి ముడిచింది. ఆ సంవత్సరం– అంత టెన్షన్ లోనూ లెక్కల్లో ఫస్ట్ మార్క్, మొదటి ర్యాంక్. ఫిరంగిదళం అధికారులకు లెక్కల్లో బాగా ప్రవేశం ఉండాలి. ఫిరంగిని నిలబెట్టే స్థలం, ఉజ్జాయింపుగా నాశనం చేయవలసిన శత్రు స్థలం, వీస్తున్న గాలి వేగం, దిశ. గుండు నేరుగాపోదు. చిన్న ఆర్క్ కొడుతుంది. అన్నిటికీ లెక్కలు. జీవితంలో ప్రతి మలుపు లోనూ లెక్కలు అవసరం కాబోలు.

అక్కడ నమ్మకం సన్నగిల్లినా తనమీదగాదు. ఓడిపో కూడదు. మరు సంవత్సరం గుంటూరు వైశ్యుల అన్న సత్రంలో, ఎవరి నోటి మంచి మాటతోనో ప్రవేశం లభిం చింది. వైశ్యులు మెట్రిక్యులేషన్ వరకూ ఉదాత్త సహాయం చేశారు. ఆపైన, 'మా కొట్లో గుమాస్తాగిరి చెయ్యి,' అని ప్రోత్సాహం. ఊహూఁ ఇంకా మెట్లు... మెట్లు.

సత్రంలో దిగిన వాళ్లెవరో ఉత్తరాదియాత్రకు బయలుదేరుతూ తననూ తోడుగా రమ్మని పిలుపు. కాశీ నుంచి వెనుదిరిగిపోతూ, 'రావా?' అన్నప్పుడు తను ఇంకోసారి తల అడ్డంగా తిప్పాడు. ఆర్యావర్తంలో కాలి నడక. పురాణాల్లోని గ్రామాలు. హరిద్వార్, రిషికేశ్, లక్ష్మణ్‌ఝూలా. తిరిగి ప్రయాగ, కుంభమేళా. ఇదీ జీవితం చూడటమంటే. అశేష జనసమూహం. అమేయ స్థిర సంకల్పం, అకుంఠిత విశ్వాసం. మోక్షం, పుణ్యం. పుణ్యం– ఆ గ్రామీణుల్తో మళ్లీ పయనం.

పరదేశి, పరదేశి...

ఏదో ఒక సమయంలో నిత్యమూ అన్నం దొరికేది.

'బబువా, కహా జావో తుమీ.'

బదరీక్షేత్రం తిరిగివచ్చే దారిలో తన కంబళి, పాత్ర, మార్కుల పుస్తకం తప్పితే– అన్నీ పోయాయి. చేతిలో ఉన్నది చాలు. నారాయణదత్ జోషి ఎందుకు తనను



అభిమానించాడో తెలియదు. వాళ్లింట్లో పాలు పితకటం నేర్చుకొన్నాడు. హిందీ, సంస్కృతం పుస్తకాల భాండారం. ఇంకో మలుపు జోషీగారి ఉత్తరం. అన్నగారు వారణాశిలో పండా. చాలా ధనవంతుడు. ఏనుగు కూడా ఉన్నది. పల్లకి, నలభై గదుల హవేలీ, యాత్రికులు.

ఆయన ప్రశ్నించింది ఒక్కటే, 'మీ గోత్రం?' తను చెప్పాడు. మీ పెద్దలు మూడు తరాలు కాశీ వచ్చి మా ఇంట్లోనే దిగారు. అటకమీద పుస్తకాల్లో గోత్ర నామాల కింద తాత ముత్తాతల పేర్లు. తనకు దేవనాగరి లిపి కొట్టినపిండి. పండాగారి చీటీతోనే తను కాలేజీలో చేరింది. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అడుగుపెట్టింది. మళ్లీ లెక్కల్తో కుస్తీ. ఎప్పుడూ ఓడిపోలేదు.

పండాగారు తనకు సంబంధం చూశాడు. తను చేతులు జోడించాడు. ఆయనకు కోపం. తను జోషీమఠ్ తిరుగు ప్రయాణం.

అక్కడ కంటోన్మెంటులో జోషీగారి స్నేహితుడి హితవచనం. సైన్యంలో కమీషన్డ్ ఆఫీసర్ల సెలెక్షనుకు మొదటి అప్లికేషన్ ఫారం. గణేశపూజ చేసింతర్వాతే ఆ కాయితాల్ని ఆయన తాకనిచ్చింది. తరువాత, తను మాతృగయలో తల్లి శ్రాద్ధం పెట్టగల అర్హతకు ఉపనయనం జోషీగారింట్లోనే. మాతృగయ నుంచి వస్తూనే తనకు దేవలాలీలో ట్రైనింగ్ ఆర్డర్లు. శిక్షణ... శిక్షణ... శిక్షణ.

అన్నిచోట్లా తన లెక్కల పరిజ్ఞానం. కెపాసిటీ. జోషిగారికి మొదటి చెక్కు. సెలవలకు తనతో పయనించిన ఆర్మీ వెటర్నరీ సర్జన్ శ్రీవాత్సవను బలవంతంగా జోషీమఠ్‌కు తీసుకువెళ్లాడు. జోషిగారి ఆవుల్ని పరీక్ష చేసి, డైరీ ఫారానికి గేదెలు కావాలని అతని సిఫారస్. అయిదు గేదెలకు సరిపోయే ఇంకో చెక్కునూ ఆ తరువాత పంపాడు. జోషిగారు తన పేర డ్రాఫ్ట్ తీసుకొని సగం డబ్బు తిరిగి పంపాడు. దాంతోనే వారణాసి నుంచి వచ్చిన జాతకచక్రాన్ని జతపరిచాడు. తనైతే దాన్ని విప్పి చూడలేదు. పుస్తకాల మధ్య– కామాయని కావ్యంలో దాచేశాడు.

పండాగారిని క్షమించమని రాసిన తన పెద్ద ఉత్తరం. తను హిందీలో అంత పాండిత్యం సంపాదించినట్లు తెలియదు. జవాబు– ఒక సంస్కృత శ్లోకం. 'ఉత్త మోత్తములైన మానవులకే కృతజ్ఞతా లక్షణం అబ్బేది. అవి అందుకొన్నవాడు, అందుకొన్నా గర్వపడనివాడు ఇంకా ఉత్తముడై ఉంటాడు.' కింద ఒక ఆశీర్వాదం. 'మృత్యువు నీ దరికి రాదు. ఒకనాడు నువ్వు సైన్యంలో పెద్ద పదవిలో ఉండగా చూస్తాను.'

పండాగారికి తన జర్మన్ ట్రాన్సిస్టరు, నాగాలాండ్‌లో ఉండగా కొన్న అస్సాం మొంగా శాలువల జత ప్రత్యేక దూతతో పంపాడుగాని తన ఇల్లు ఎప్పుడూ జ్ఞప్తికి రాలేదు. నారాయణదత్తుగారి దత్తపుత్రుడుగానే చలామణీ అవుతున్నాడు. ఆ జోషీజీ ఇప్పుడు లేరు.

సాహిత్యంతో పరిచయం పెరిగినట్లే, ఇల్లు లేకపోయినా ఎల్.టి.సి. తనకు దేశంతో పరిచయం చేసింది. కజిరంగా నుంచి కన్యాకుమారి వరకు, శిల్పసంపద, ప్రకృతి సంపద– ఈ భూమిని పురాతనకాలాల నుంచీ ప్రభావితం చేసిన చరిత్రనంతా కళ్లతో చూడటం సైన్యంలోనే సాధ్యమైంది. 105 ఎం.ఎం. గన్‌గాని, 130 ఎం.ఎం. బోఫోర్స్‌గాని– 'మేజర్ మూర్తి, ఆర్టిలరీ, అతి విశిష్టసేవా మెడల్ (ఎ.వి.ఎస్.ఎం.)' బోర్డు చూడగానే జోహార్లు చేయవలసిందే. అయితే గాల్యాను అర్థం చేసుకొన్న తరువాత, తను ఓడిపోలేదన్న నినాదంతో పెరిగిన గర్వం పొర వీడి, శుభ్రజ్యోత్స్నలో, నీటిలో తన నీడలాగా కనిపిస్తున్నది.

అంత అందంగా లేని దస్తూరితో ఏడాది క్రితం తమ్ముడు రాసిన జాబు. తన చిరునామా ఎట్లా సంపాదించాడో! 'అన్నయ్యా! నాన్న పోయాడు. పొలం వేలం వేశారు. అప్పులు తీరలేదని అమ్మ అంటున్నది. ఇబ్బందిగానే ఉంటున్నది. చెల్లి మళ్లీ తప్పింది.' అంతా రాసి కింద పోస్ట్‌స్క్రిప్ట్. 'నిన్ను యూనిఫారం డ్రెస్‌లో చూడాలని ఉందన్నా.'

ఆ జాబు తనలో ఏ వికారమూ కలిగించలేదు. ఎట్టి ప్రేరణాతరంగాలనూ లేపలేదు. ఒక పక్షం దినాల

తరువాత ఇన్సూర్డ్ కవర్‌లో వెయ్యి రూపాయలు పంపాడు. ఉత్తరం ముక్క కూడా అందులో జతపరచ లేదు. అన్నసత్రానికి చందా పంపినప్పుడుగాని, మేన మామ ఆర్నెల్ల పెంపకం బాకీకి డ్రాఫ్ట్ పంపినప్పుడుగాని, వాళ్ల ఉనికి కూడా– అంటే పిన్ని, సవతితమ్ముడు, తను చూడని చెల్లి స్మృతిలో లేరు. ఈ రష్యన్ గాల్యా చాలా అసాధ్యురాలు. చాలా ఆలోచనల్ని రేగగొడుతోంది.

గోల్కొండలో ఉండగా కొన్న తెలుగు పుస్తకాలు– ముద్దుకృష్ణ వైతాళికులు, దువ్వూరి రామిరెడ్డి మధుశాల, కోడూరి సుబ్బారావుగారి సతీస్మృతి, వేదులవారి పద్యాలు, రాయప్రోలువారివి కంఠతా కొన్ని, తడుము కొంటే కొన్ని. జాషువా సంగతి సరేసరి. హిందీ కావ్యాల్లో సుపరిచయమైన జయశంకర్‌ప్రసాద్, మహాదేవివర్మ, ద్వివేది, చతుర్వేది– ఎవ్వరూ తననీ రాత్రి నిద్రపో నిచ్చేట్లుగా లేరు. గతం ఉంది. వర్తమానం ఉంది. భవిష్యత్తూ ఉంది. గుర్తించనివాడు సగం మనిషి– అంటున్నారు వాళ్లు.

మేజర్ దక్షిణామూర్తికి ప్రమోషన్ ఆర్డర్లు ఆలస్యం గానే వచ్చాయి. లెఫ్టినెంట్ కల్నల్. కొత్త ఫీల్డు యూనిట్‌కి ఓ.సి. (ఆఫీసర్ కమాండింగ్). వారంరోజుల్లో ఛార్జీ తీసుకోవాలి. కాని అతను హడావుడి పడలేదు.

“ఇప్పుడెందుకయ్యా నీకు సెలవు?” అని కల్నల్ జగన్నాథ్ విరగబడి నవ్వుతూ అడిగాడు. అవును మరి, సెలవంటే వద్దనే మనిషి గావున.

“సర్, మా తమ్ముణ్ణి మంచి స్కూల్లో చేర్చాలి. వాణ్ణి అక్కడే ఉంచితే చెడి పోతాడు,” అన్నాడు మేజర్ మూర్తి.

*ఆంధ్రప్రభ వారపత్రిక, 27 ఫిబ్రవరి 1991*



“సితార తర్వాత నేను తియ్యబోతున్న సినిమా పేరు అన్వేషణ. ఇదో మర్డర్ మిస్టరీ. పాటల్తో సైతం అడవిలోనే మొత్తం సినిమా. అడవిలో మొదలై అడవిలో ఎండ్ అవుతుంది,” అని నేను చెప్పింది అన్ని పేపర్లలోనూ వచ్చేసింది.

చదివినోళ్లంతా మొన్న సితార ఒక రకం, ఈ అన్వేషణ ఇంకో రకం. తెలుగులో సస్పెన్సూ, మిస్టరీ సినిమాలు చాలా తక్కువొస్తాయి, నువ్వు తియ్యబోయే సినిమా ఎలాగుంటదో చూడాలన్నారు.

ఆవేళ రాత్రి నాకు ఫోన్ చేసిన వి.ఎస్.ఆర్. స్వామిగారు, “ఒక్క సినిమా సక్సెస్ అవ్వగానే ఎంత పొగరు పెరిగిపోయిందయ్యా నీకు. మొత్తం సినిమా అడవిలో తీస్తానంటా పేపరోళ్లకి చెబుతావా?... పెద్దోడ్ని అనుభవం మీద చెపుతున్నాను చాలా మొనాటనీ వచ్చేస్తుంది తెల్సా?” అన్నారు.

నా గురువులాంటాయనలా అంటుంటే, ఏం మాటాడకుండా, “సర్... సర్,” అంటున్నాను.

“తలకోన ఇంతకుముందు నేను ఖైదీ తీసిన లోకేషనే. జనానికి కొత్తేంగాదు... నేనెందుకు చెప్తున్నానో విని కొంత సినిమా ఇన్‌డోర్ వచ్చేలాగ స్క్రిప్ట్ ఛేంజ్ చెయ్యి,” అని ఫోన్ కట్ చేసేరు.




# ఆనాటి అన్వేషణ

# మిగిలిన జ్ఞాపకాలు



ఎప్పుడూ మాటాడని స్వామిగారు ఇలా ఫోన్ చేసి మాటాడ్డంతో ఒకరకం వణుకు మొదలవ్వడంతో ఆలోచించడం మొదలెట్టిన నాకు మ్యూజిక్ కంపోజింగ్ డేట్స్ దగ్గరపడ్డ విషయం గుర్తుకొచ్చింది.

*

మద్రాస్ సెంట్రల్ స్టేషన్ ఐదో నెంబర్ ప్లాట్‌ఫారం మీదున్న ఆ మధురై వెళ్లే రైలు, మేమెక్కిన కాసేపటికి నెమ్మదిగా కదిలి, స్పీడందుకుంది.

అలా ఆ రైలు ఔటర్ సిగ్నల్ దాటేకా వాళ్లింట్లోంచి తెచ్చిన ఇడ్లీ పొట్లాల్లో ఒకటి నాకిచ్చిన ఇళయరాజాగారు, ఇంకో పొట్లం తను విప్పుకున్నారు.

అన్వేషణ సినిమా మ్యూజిక్ కంపోజింగ్‌కని మధురై వెళ్తున్నాం మేం.

స్పీడందుకున్న ఆ ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్లోకి సుళ్లు తిరుగుతా వస్తుంది చలిగాలి. ఆ గాలి వస్తున్న వేపే ఒకానొక తన్మయత్వంతో చూస్తున్న ఇళయరాజా చాలాసేపయ్యేకా తల తిప్పి నన్ను చూస్తా, “నీదంటూ ఒక ప్రత్యేకమైన స్టైల్ తయారుచేసుకోవడమే జరిగితే ఈ క్రియేటివ్ వరల్డ్‌లో ఒక స్థానం నువ్వు సంపాదించు కున్నట్టే,” అన్నారు.



ఇళయరాజా, వంశీ

నిజమే... చెమ్మీన్ తీసిన రామూ కరియత్‌కి వో స్టైలుంది. పుట్టణ్ణకణగాల్‌కి స్టైలుంది. వీళ్లసరే, మన తెలుగులో వాళ్లదంటూ వాళ్లకో స్టైలున్న మహానుభావు లెంతమంది లేరూ...

ఆయన మ్యూజిక్ ఆరుబార్లు వింటే ఇది ఇళయ రాజాది అని చంటి కుర్రోడు కూడా చెప్పేసేంత అద్భుతమైన స్టైలు ఇళయరాజాకుంది. రాగాన్ని రమ్యంగా మెలికలు తిప్పడం, రిథమ్ పేట్రన్ని అద్భుతంగా చెయ్యడంలోనూ (ఉదాహరణకి, అమ్మ నీ తియ్యనీదెబ్బ... పాటకి చేసిన రిథమ్) వీణ, ఫ్లూటు, వయొలిన్ల స్కోర్ రాయడంలోనూ, ఎరేంజ్‌మెంట్స్‌లోనూ ఆయనదంటూ తిరుగులేని స్టైలు, ఎన్నేళ్లనించో ఎంతోమంది కొత్త మ్యూజిక్ డైరెక్టర్లు ఆయన్ని కాపీకొడతా వస్తున్న అమోఘమైన స్టైలు తయారుచేసిన ఇళయరాజా అలా మాటాడ్తున్నారు.

ఆయన్లా ఒక ప్రత్యేకమైన స్టైలు తయారుచెయ్యడం నా జన్మకి కుదురుతుందా... కుదరడమే జరిగితే నేనో అద్భుతం చేసినట్టే గదా!!!

కిటికీలోంచి బయటికి చూస్తున్న ఆ కారణజన్ముడ్నే చూస్తా ఆలోచిస్తున్నాను.

ఆయన తన సంగీతసాధన బ్రహ్మామూర్తంలో ఎలా ప్రారంభించి ఎలా చేసేవారో ఇంకోసారి రాస్తాను.

చిన్నప్పుడు వాళ్ల పణ్ణయపురంలో జరిగిన చాలా సంగతులు కాశీమజిలీ కథల్లా చెపుతుంటే చాలా రాత్రయి పోయింది.

తెల్లవారింది.

బెర్త్ మీంచి లేచి చూస్తే పక్కనే వున్న బెర్త్ మీదాయన ఎప్పుడు లేచేరో రాత్రిలానే కిటికీలోంచి చూస్తున్నారు.

దూరంగా కనిపిస్తున్న కూలిపోయిన కోటగోడల్ని చూస్తున్నాయన ఏమనుకుంటారో అని కూడా అనుకో కుండా, “ఏదన్నా కంపోజ్ చెయ్యొచ్చు కదా ఇప్పుడు?” అన్నాను.

“నా బెర్త్ కిందున్న హార్మోనియం పెట్టి బయటికి తియ్యి,” అన్నారు.



*యంగ్ ఇళయరాజా, భారతీరాజా*

తీసి ఆయన ముందుపెట్టిన అయిదు నిమిషాల్లో ఒక ట్యూన్ చేసి, "దీనికి ఇలాంటి సౌండొచ్చే వర్డ్స్ రాయించు కవిగారితో," అంటా తమిళంలో కొన్ని డూప్ వర్డ్స్ చెప్పేరు.

"అలాగే," అని తర్వాత మద్రాసొచ్చేకా ఇళయ రాజా చెప్పిన సౌండొచ్చే పదాలే చెపితే మహానుభావుడు వేటూరిగారు,

ఏకాంత వేళా... కౌగిట్లో
ఏకాంత సేవ... ముచ్చట్లో
పడుచమ్మ దక్కే... దుప్పట్లో
దిండల్లే ఉండూ... నిద్దట్లో
కవ్వింతగా ఒళ్లు తుళ్లింతగా
మల్లెపూవుల్లా తావల్లె కన్నుల్లా వెన్నెల్లె

అన్న పల్లవి, తర్వాత చరణాలూ రాసేసి రికార్డిం గప్పుడు ఉండటానికి టైమ్ లేక, విజయా గార్డెన్నించి చక్రవర్తిగారు ఫోన్ చేస్తే బయల్దేరెళ్లిపోయేరు.

సరే... వెనక్కొస్తున్నాను.

మధురైలో 'హోటల్ తమిళ్నాడు' అనే తమిళ్నాడు టూరిజం వాళ్ల హోటల్లో దిగేం. సెంటిమెంటంటా ఆ హోటల్ క్వీన్ సూట్లో దిగినాయన గంట తర్వాత ఇన్ఛార్జ్ కళ్యాణంతో నన్ను రమ్మని కబురు చేసేరు.

ఆయనముందు కూర్చుని నా నోటికొచ్చిన సిట్యుయేషనేదో చెపితే ఒక కొత్తరకం పాట కంపోజ్ చేసేరు.

తర్వాత మద్రాసొచ్చేకా రికార్డింగ్ అయిన, ఎదలో లయ... ఎగసే లయ... అన్న ఆ పాట విన్న ప్రొడ్యూసర్ కోవై తంబిగారు అచ్చం అలాంటి పాటే రాజాగారితో చేయించుకుని అచ్చం అలాగే పిక్చరైజ్ చెయ్యాలని గొడవ చేసేడు వాళ్ల డైరెక్టరయిన మణిరత్నంగారితో.

మళ్లీ వెనక్కొస్తున్నాను.

ఆయనో గంట దొరికితే చాలు అనుకొనే ఆ బిజీ రోజుల్లో నా అన్వేషణ సినిమా మ్యూజిక్ కంపోజింగ్కి రాజాగారి ఇన్ఛార్జ్ కళ్యాణంతో గొడవపడి మూడు రోజులు సంపాదించేను.

కానీ, ఈయన మొదలెట్టిన మూడు గంటల్లో మొత్తం పాటల కంపోజింగ్ అయిపోయింది.

'మిగిలిపోయిన టైంలో ఏంచెయ్యాలీ?' అనుకుం టుండగా, 'నాతోపాటు రా,' అంటా ఆ మధురై చుట్టు

పక్కల వూళ్లల్లో ఉన్న గుళ్లకి తిరగడం మొదలెడ్తే ఆయన వెనకాల నేను.

లంచ్ టైములో, "నల్లముత్తు పిళ్లై రోడ్‌కెళ్లే దారిలో ఒక హోటలుంటుంది. తిరునల్వేలి హల్వా అక్కడ బాగుంటుంది, కృష్ణపాళయం సెకండ్ స్ట్రీట్ మలుపులో ఒక బిల్డింగ్ బేస్‌మెంట్‌లో వుండే నాన్‌వెజ్ హోటల్లో బిర్యానీ బాగుంటుంది, వెళ్లి తిను," అంటా తనకి కొట్టిన పిండైన మధురై నగరంలో ఎక్కడ ఏమేం దొరుకుతాయో, తను అన్నీ తినే రోజుల్లో ఎక్కడ ఏమేం తిన్నారో చెప్తుంటే వింటా వుండిపోయేను.

మర్నాడు పొద్దుట మీనాక్షి గుళ్లోకెళ్తే ఫారినర్స్‌కి తిప్పి చూపిస్తా గైడ్లు. గుడి మొత్తం తీరిగ్గా తిరిగి చూడాలంటే మినిమమ్ మూడురోజులు పడ్తుందంటా ఆ విదేశీయులకి చెప్తున్నారు.

దర్శనం తర్వాత ఇళయరాజాగారి ఊరు పణ్ణయ పురం బయల్దేరేం.




కొండ అంచునున్న చిన్న గ్రామం ఆ పణ్ణయపురం. ఆ కొండకి అటుపక్కకి దిగితే కేరళ.

రోడ్డు పక్కనే చిన్న చర్చి. దానిపక్కనే చిన్న ఇల్లు. అది రాజాగారికి పిల్లనిచ్చిన అక్కయ్యగారిది.

ఊళ్లోకెళ్లాం. గోపీచందనం రంగేసి ఖాళీగా వున్న ఆ చిన్న డాబా యింటిని చూపిస్తా, "ఒకప్పుడిది చిన్ని పెంకుటిల్లు. నేను మ్యూజిక్ డైరెక్టరయ్యేకా అది పడగొట్టి ఈ డాబా కట్టారు మావాళ్లు," అన్నారు.

అయితే ఇంత గొప్ప ఇళయరాజాగారు పుట్టిన ఊరా ఇది, చదివిన స్కూలా ఇది, కలతిరిగిన వీధులా ఇవీ అనుకుంటా కలతిరగబోతున్న నన్నాపి, "కారెక్కు," అన్నారు.

అక్కడ్నించి రకరకాల పల్లెటూళ్లు దాటుకుంటా వెళ్తుంటే కంకరరోడ్డు పక్కనే పెద్ద నిద్రగన్నేరు చెట్టు, దాని పక్కనే చిన్న బ్రిడ్జి. కారు ఆపమని దిగి, ఆ బ్రిడ్జి దగ్గర కెళ్తా, "ఈ బ్రిడ్జిమీద కూర్చునే నేనూ మీ గురువు భారతీ రాజా సాయంత్రాలప్పుడు చాలా కబుర్లు చెప్పుకునే వాళ్లం," అంటా ఆనాటి సంగతుల్ని నెమరేసుకుంటున్నారు.

అచ్చమైన స్వచ్ఛమైన చిన్ని చిన్ని ఆ తమిళనాడు గ్రామాలు, అందమైన తమిళం మాటాడుకుంటున్న జనం మధ్యలో వెళ్తుంటే ఇళయరాజాగారు చెప్తున్నారు.

వాళ్లు మొత్తం నలుగురు అన్నదమ్ములు. పెద్దాయన పేరు పావలర్ వరదరాజన్, రెండో ఆయన భాస్కర్, మూడు తను, నాలుగు అమర్‌సింగ్ అనే ఇప్పటి గంగై అమరన్.

కమ్యూనిస్ట్ అయిన అన్న పావలర్ వరదరాజన్ గారు మిగతా ముగ్గురు తమ్ముళ్లతో ఊళ్లు తిరుగుతా సినిమాపాటలకి కమ్యూనిస్ట్ సాహిత్యం చేర్చి పాడుకుంటా కచేరీలు ఇస్తున్న ఆ టైములో అక్కడే వున్న అల్లినగరం అనే పల్లటూరి మనిషైన భారతీరాజా పరిచయమయ్యేరు.

భారతీరాజాగారు డైరెక్ట్ చేసే నాటకాలకి ఇళయ రాజా మ్యూజిక్ చేసేవారు.

ఆయనలా చెప్పుకుంటాపోతున్నారు... కారు కంకరబాటలూ, మట్టిబాటలూ దాటుకుంటాపోతుంటే శీతాకాలం సూర్యుడు అస్తమిస్తున్నాడు. చలిగాలి, బాగా

చల్లగా వీస్తుంది. చీకటి చిక్కగా మూసుకుంటుంది.

అసలాయన మద్రాసు ఎలా వెళ్లాడు? ఆరంభంలో అక్కడ ఎలాంటి అవస్థలు పడ్డాడు? తండ్రి రాజయ్య అని పెట్టిన పేరు ఇళయరాజా ఎలా అయ్యిందీ? ఆయనకి మొట్టమొదటి మ్యూజిక్ డైరెక్టర్ ఛాన్స్ ఎలా వచ్చిందీ? ఒక సాదాసీదా ఇళయరాజా ఇంత గొప్పోడవడానికి వెనకాల రహస్యమేంటీ? ఇలా నాలో నేను ప్రశ్నలేసు కుంటాపోతున్నాను.

ఈ ప్రశ్నలకి సమాధానాలు కావాలంటే ఇపుడో ఎపుడో ఆయన్నే అడగాలనుకుంటుండగా ఆ చీకట్లో నూటయాభై కిలోమీటర్లు ప్రయాణం చేసిన మా కారు మేం స్టే చేసిన 'హోటల్ తమిళ్నాడు' ముందాగింది.

*

ఈ సినిమా కథ ఔట్‌లైన్ దశలోనే ఉండగా పాటలు చేయించుకోడం జరిగింది. ఒకరకంగా పాటలు పక్కన పెట్టుకుని కథ అల్లుకోవాల్సిన సంక్లిష్టమైన పరిస్థితి నాది. అది ఏర్పడ్డానికి దాని వెనకాలో గమ్మత్తయిన కథ.

చాలామంది రైటర్లు ఈ రకం కథ మా వల్లగాదని వెళ్లిపోయేరు. దాంతో నేనొక్కడ్నే ప్రొడక్షనాఫీసులో కూర్చుని రాత్రీపగలనక అవస్థలు పడ్తున్నాను.

షూటింగ్ డేస్ దగ్గరపడ్డంతో టెన్షన్ పెరిగిపోతున్న నిర్మాతలు నా దగ్గరకొచ్చి, నన్ను చూసి మాటాడలేక పోతున్నారు.

ఇంతలో ఇందిరాగాంధీ చనిపోవడం, షూటింగు లన్నీ ఆగిపోడం నాకో ఎడ్వాంటేజయ్యింది.

రాత్రీపగలూ అవస్థపడుతున్నాను. కథ చెప్పమన్న నిర్మాతలకి వెనకటికొచ్చిన వెండితెర నవలలాగ నేను రాసిన ఆ నవలిచ్చేసి చదూకోమన్నాను.

*

నెరబయలు అన్న ఆ కుగ్రామం దాటితే వచ్చే అడవిలో, ఎక్కడో లోపలికంటా వెళ్తే చాలా ఎత్తైన రాతి కొండ, దాని మీంచిపడే ధార. ఆ కొండ పేరు తలకోన.

"ఈరోజు షూటింగ్ ఆ తలకోన దిగువలో," అనే టప్పటికి అంతా జడుసుకుంటుంటే హీరోయిన్ భాను ప్రియ మాత్రం, "నేను రెడీ," అంటా ముందుకొచ్చేసింది.



ఒకప్పటి నేను

యూనిట్లో పెద్ద పనిలేని వాళ్లనీ ముసలోళ్లనీ వద్దని చెప్పి చిన్న టీమ్‌తో బయల్దేరాం.

అందరికంటే ముందు ఆ తలకోన కొండ చూపించే లోకల్ మనిషి. అతని వెనకాలే భానుప్రియ.

రకరకాల చెట్లూ పొదలూ పొదులూ ఒకదాన్నొకటి చిక్కగా అల్లుకుపోయున్నాయి. అద్భుతమైన ఆ ఈశ్వరుడి సృష్టిని దర్శిస్తా తలవంచి నమస్కరించాలి తప్ప ఇంకేం చేస్తాం.

ఏ బాటాలేని చిక్కటి ఆ అడవిలో నడుస్తున్న మాకు హీరోయిన్ భానుప్రియ కనపడలేదు.

ఆగిపోయిన మేం తననే పేరు పెట్టి పిలుస్తా అరుస్తుంటే జవాబు లేదు.

పెరిగిపోతున్న టెన్షనూ, భయం.

కాసేపటికి అక్కడే చిక్కటి ఆ పొదలోపల కూర్చుని తెంపిన వెల్వెట్ పువ్వుని చూసుకుంటా నవ్వుకుంటుంది.

తన్నలా చూసిన అందరికీ చాలా కోపాలొచ్చే సినియ్యి.

మొత్తానికి లోపలెక్కడో చీకటిగుయ్యారం లాగున్న ఆ తలకోన కొండ దగ్గరకెళ్లి షూట్ మొదలెట్టేటప్పటికి చాలా ఆలస్యమైపోయింది.

తిరిగి తొందరగానే బయల్దేరేంగానీ నడిచి నడిచి ఆ అడివి బయటున్న శివాలయం దగ్గరాగున్న మా వాహనాల దగ్గరకొచ్చేటప్పటికి బాగా రాత్రయిపోయింది.

అంతా వెళ్లిపోయాకా ఆఖరి కారులో నేనూ సినిమాటోగ్రాఫర్ రఘుగారి అసిస్టెంట్సు బయల్దేరేం.

అలా కొంత దూరమెళ్లిన మా కారుకి సడన్‌గా బ్రేకులు పడిపోయినియ్యి. ముందు చూస్తే పులి. రోడ్డుకి అడ్డంగా పడుకునుంది.

పెద్దగా అరవబోయిన లోకిగాడి నోరు నొక్కేసేడు శివ.

హెడ్‌లైట్లాపితే మీద పడిపోద్దని భయం.

ఏం చెయ్యాలో ఏమాత్రం అర్థంగాటంలేదు మాకు. బుర్రలు బ్లాంకయిపోయినియ్యి.

చాలాసేపయింతర్వాత లేచి భారంగా అడుగు లేసుకుంటా అడవిలోకెళ్లిపోయిందా పులి.

*

కొంత పోర్షనైనా ఇండోర్‌లో చేద్దామని ఆ అడవి లోనే సత్యనారాయణగారి ఇల్లు అంటా కథలో కొన్ని మార్పులు చేసుకుని ఆర్ట్ డైరెక్టర్ తోట తరణిగారితో ఆ ఇంటి సెట్ గురించి మాటాడితే, “సెట్టంతా రా ఉడ్‌తో చేద్దాం బాగుంటుంది,” అనేసి మొదలెట్టారు.

షూట్ మొదలైన కొన్నాళ్లకి ఆ సెట్ పూర్తవడంతో కీరవాణీ అన్న పదంతో మొదలయ్యే కీరవాణి రాగంలో డ్యూయెట్టు ఆ రా ఉడ్ సెట్ లోపలా బయటా చేద్దామని ప్లాన్ చేసి ఒక షాట్ పెట్టి పరుగెట్టమన్నానా హీరోయిన్ భానుప్రియగార్ని.

చాలా హుషారుగా చాలా దూరం పరుగెట్టినా మనిషి కట్ చెప్పాకా ఆగిపోయి అక్కడో దుంగ వుంటే దానిమీద చతికిలబడిపోయి మరి లేవలేకపోతుంది.

ఏమయిందా అని దగ్గరకెళ్లి చూస్తే ఆమధ్య ఛేజ్ సీన్లో పరిగెట్టినప్పుడు కాలిలో ముల్లు గుచ్చుకోడంతో చీముపట్టి బాగా వాచిపోయి, ఇప్పుడు చితికింది.

*

శరత్‌బాబు మర్డర్ అవుట్‌డోర్‌కి బదులు ఒక గెస్ట్‌హౌస్‌లో ప్లాన్ చేసేం. కానీ, ఆ అడవి లోపలున్న ఒక గెస్ట్‌హౌస్‌లో ఒకే గది వుంది. దాన్ని మూడు గదులుగా చీట్ చేసి తీస్తే నిజంగా మూడు గదులున్న పెద్ద గెస్ట్‌హౌస్‌లా వర్కవుటయ్యింది. ఇదంతా నేను చెయ్యడానికి కారణం నన్ను భయపెట్టిన వి.ఎస్.ఆర్. స్వామిగారి మాటలే.

*

అనుకున్న షెడ్యూలైపోయింది.

*ఏకాంతవేళా...*, *ఇలలో కలిసే శిధిలాకాశమూ...* ఈ రెండు పాటలూ, కొన్ని సీన్లూ క్లైమాక్సు బేలన్సు ఉన్నాయి. ఫైనాన్షియల్ ప్రాబ్లమ్ వల్ల తర్వాత షెడ్యూల్‌కి ఈ తలకోన అడవుల్లోకి రాలేని పరిస్థితి.

నా దగ్గరకొచ్చిన పొడ్యూసర్ ప్రసాద్‌గారు, “మద్రాస్ చుట్టుపక్కలెక్కడన్నా లొకేషన్సున్నాయేమో చూడండి,” అన్నారు.

పోరూరు వెళ్లే దారిలో ఒక పెద్ద మామిడితోట వుంది. దాంట్లో కొన్ని ఏరియాలు తలకోన ఫారెస్ట్‌కి మేచ్ చేసేడు రఘుగారు.

ఇలా సరదా సరదాగా అవస్థలు పడతా షూటింగ్ పార్టు పూర్తిచేసేకా రాయపేటలో ఉన్న మద్రాస్ సినీ లేబ్‌లో ఎడిటింగ్, ఎగ్మూర్ మ్యూజియం ఎదురుగుండా ఉన్న సుజాతా థియేటర్‌లో డబ్బింగ్.

*

రీరికార్డింగ్‌కి రెడీ అయిన డబుల్ పాజిటివ్‌ని ఆయన పద్ధతి ప్రకారం చూసిన ఇళయరాజాగారు, “మొత్తమంతా మ్యూజిక్కే ...ఇంగ్లీష్ సినిమాలాగుంది,” అనేటప్పటికి ఆనందంతో నిద్రపట్టలేదా రాత్రి.

ప్రసాద్ డీలక్స్‌లో రీరికార్డింగ్ జరుగుతున్న టైములో ఒక ఫారినర్ వచ్చి ఒక రీల్‌కి చేస్తున్న రీ రికార్డింగ్ మొత్తం చూసేడు. అతనేదో ఇంగ్లీషు మేగజైన్‌కి సంబంధించినోడనుకుంటాను. ఇళయరాజాగారు పని చేసే స్టైలు చూస్తా ఫొటోలు తీసుకుంటా తెగ రాసేసు కుంటున్నాడు.

రీల్ చూడ్డానికి పది నిమిషాలు.

ఓపక్కనించి నోట్సు రాసుకుంటూనే, మ్యూజీషియన్స్‌కి డిక్టేట్ చెయ్యడానికి గంట.

ఆ మ్యూజీషియన్స్ రిహార్సల్స్ చేసేక రీల్ రన్నింగ్ టైమ్‌లోనే మోనిటర్ చూస్తూ కరెక్షన్స్ చెప్పడానికి పదిహేను నిమిషాలు.

ఫుల్ రీల్ టేక్ చెయ్యడానికి దాని రన్నింగ్ టైమే పది నిమిషాలు.

అటుగా ఇటుగా మొత్తంగా చూసుకుంటే మొత్తం గంటన్నరలో మొత్తం రీల్ మ్యూజిక్ చేసిన ఇళయరాజాని చూసి షాక్... ఇంత తక్కువ టైములో ఇంత హెవీ వర్క్??? ప్రతీ బార్లోనూ ఇంత క్రియేటివిటీ!!!

షాకయిపోతా అతనలా అంటుంటే విన్న వయొలినిస్ట్ నరసింహన్‌గారు, "ఈ రీల్స్‌లో మ్యూజిక్ ఫుల్‌గా వుందిగాబట్టి ఈ టైము. లేకపోతే ఒక రీలు మ్యూజిక్‌కి ఆయన తీసుకునే టైమ్ కేవలం నలభై అయిదు నిమిషాలే," అనేటప్పటికి మూర్ఛొచ్చి పడిపోయేడా ఫారినర్.

ఇంతకీ ఎవరా మనిషి? అని ఎంక్వైరీ చేస్తే... ది గ్రేట్ ఇంటర్నేషనల్ మ్యూజిక్ మేగజైన్ సౌండ్ అండ్ సైట్ రిపోర్టరంట.

ఏ సినిమా అయినాసరే నాలుగు సెవెన్ టూ నైన్ కాల్‌షీట్స్‌లో గ్ ఫినిష్ చేసే రాజాగారు, ఈ సినిమాకి సెవెన్ సెవెన్ టూ నైన్‌లు పనిచేసినా టైటిల్స్ మిగిలిపోయినియ్యి. ఫైనల్ మిక్సింగ్‌కి లెనిన్‌గారు కావాలంటే రాజాగారే ఆయన్తో మాటా డేరు. నేనెందుకెళ్లాలని ఆ లెనిన్ గారంటే, "నమ్మపుల్లదానే," అంటూ ఆయన్ని ఒప్పించారు ఇళయరాజా.

*

సిన్మా ఫస్ట్ కాపీ... అదే, ఫైనల్ ప్రోడక్ట్ బయటికొచ్చింది.

దాన్ని చూసిన రామోజీరావుగారు నచ్చలేదని, ఎందుకు నచ్చలేదో రీజన్స్ చెప్పేరు. చాలా సబబుగా చెప్పేరాయన అనిపించింది. నీ టెక్నిక్‌తో మాయ చేసేవు తప్ప సినిమాలో ఏం లేదన్నారు వేమూరి సత్యనారాయణ గారు. ఏడిద నాగేశ్వర్రావుగారింట్లో ఎవరికీ నచ్చలేదు.




*ఆర్.డి. భాస్కర్, ఇళయారాజా, గంగై అమరన్*
*(వాళ్లు ముగ్గురూ బ్రదర్స్)*

నామీద నిత్యం వాత్సల్యం కురిపించే నాగేశ్వర్రావుగారి భార్య జయగారు, "సితార తీసిన నువ్వేనా ఈ పిచ్చి సినేమా తీసిందీ..." అంటూ మందలించేరు.

బోరు కొట్టిందన్నారు కొంతమంది.

అర్థం కాలేదన్నారు కొంతమంది.

అండర్ ప్రొడక్షన్‌లోనే మొత్తం సినిమా కొన్న బయ్యర్లైతే ఏం చెయ్యాలా అని అటూ ఇటూ వూగుతున్నారు.

మొత్తానికి రిలీజైన అన్వేషణ సినిమా హిట్టైంది. హైదరాబాద్ దేవి థియేటర్లో వందరోజులాడింది.

అప్పటికింకా సినిమా ఫీల్డుకి రాని రామ్‌గోపాల్ వర్మ, తన రూమ్మేట్ సుబ్రమణ్యంతో కలిసి ఇరవై రెండు సార్లు చూసేరంట.

ఆయన సినిమాని మెచ్చుకున్నందుకు ఆనందపడ్డా, కొంతమంది ప్రముఖులకి ఎందుకు నచ్చలేదో అన్న ఆలోచనలో పడ్డాను.

కథ



* అనిసెట్టి శ్రీధర్

# ధీర

"నీ ప్లాన్-బి ఏమిటి?" యూనివర్సిటీ క్యాంటీన్‌లో ఇద్దరం టీ తాగుతూ ఉండగా అడిగాను. ఇది మొదటి సారి కాదు నేను అడగడం.

"ఎందుకు నాయనా అంత ఆత్రం. ప్లాన్-ఎ విఫలం అయితేకదా దాని గురించి తెలుసుకోవలసింది."

తను ఒకపట్టాన లొంగదు. నేను ముఖం ముడుచు కున్నాను. అదే తనకి నచ్చుతుంది. మురిపెంగా చూస్తుంది.



మిగిలిన తరగతుల విద్యార్థుల్లా కాకుండా పీహెచ్.డి. చేసేవాళ్ల సంఖ్య, ఇతర విద్యార్థులతో ఇంటరాక్షన్ తక్కువగా ఉంటుంది. తను సంచారజాతుల జీవనం మీద పీహెచ్.డి.చేస్తోంది. నేను తెలుగు సాహిత్యంలో. ఇద్దరమూ ఆఖరి సంవత్సరంలో ఉన్నాము. సంచారజాతుల మౌఖిక సాహిత్యం గురించి వెతుకుతున్నప్పుడు ఎవరో తన పేరు చెప్పారు.

'సెమినార్ హాల్లో మాట్లాడుతోంది. వెళ్లి కలువు.'

తన ఉపన్యాసం విని ముగ్ధుడినైపోయాను. తన సబ్జెక్ట్ గురించి చాలా సాధికారికంగా మాట్లాడుతుంది. బహుశా పుస్తకాల్లో చదివింది బుర్రకి ఎక్కించుకోవడమే కాకుండా ఆ మనుషుల మధ్య తిరిగి వాళ్ల జీవితాల్ని దగ్గర నుండి పరిశీలించడంవల్లనే తన మాటలకి ప్రామాణికత వచ్చి ఉంటుంది. వాళ్ల ప్రొఫెసర్ క్షేత్రస్థాయి పరిశోధనలకి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారట. సాధారణంగా వాళ్లు సమర్పించే పత్రాలకి పరిశోధక విద్యార్థుల్ని ఉపయోగించుకుంటూ ఉంటారు. తను పుస్తకాలు విపరీతంగా చదువుతుంది. కనుక మా మధ్య చర్చలు బాగానే జరుగుతుండేవి. సంవత్సరం అవుతోంది పరిచయమయ్యి. నా వైపు నుండి ప్రణయమే. తనకీ ఇష్టమే అని తెలుస్తోంది కానీ తేల్చి చెప్పదు. నాకు ఎప్పుడూ తన సమక్షంలోనే ఉండాలనిపిస్తుంది.

విశాలమైన యూనివర్సిటీ ప్రాంగణంలో ఒకరోజు చాలా దూరం నడిచాం.

"ఇంక వెళదామా," అంది.

తనతోనే సమయం గడపాలనిపించి, "ఇంకొంచెం సేపు నడుద్దాం," అన్నాను.

"మనకేమైనా యూనివర్సిటీ భూములు సర్వేచేసే పని అప్పజెప్పారా," అంది అమాయకంగా ముఖంపెట్టి.

నవ్వేశాను. మహాచతురురాలు.

నీ భవిష్యత్తు ఆలోచనలేమిటి అనడిగితే నా ఫోన్‌కి ఒక మీమ్ పంపింది.

'ఈ సబ్జెక్ట్ పేరు మీరు ఎప్పుడూ వినలేదా? ఇందులో పీహెచ్. చేశాక ఏం చేస్తానా? భవిష్యత్తులో ఈ కోర్స్ చేరేవాళ్లకి టీచర్స్ కావాలిగా!'

అది చూశాకే మొదటిసారి అడిగాను నీ ప్లాన్–బి ఏమిటి అని. సెలవురోజుల్లో యూనివర్సిటీ ప్రాంగణంలా ఎప్పుడూ నిశ్శబ్దంగానూ, గంభీరంగానూ ఉండేది. అంతర్జాతీయ జర్నల్స్లో తను రాసిన పేపర్స్ పబ్లిష్ అయ్యాయి. సెమినార్లు అంటూ తీరిక లేకుండా ఉంటుంది. సంచారజాతుల జీవనప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం నియమించిన కమిటీల్లో కూడా తను సభ్యురాలు.

"ఈ కమిటీల వల్ల ఉపయోగం ఉంటుందా?" అనడిగాను.

"కొంతవరకు. ప్రతి అణగారిన వర్గంలోనూ కులంలోనూ ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినవాళ్లు ఉంటారు కదా. ఎంతసేపూ వాళ్లకు రాజకీయంగా ఎదుగుదామనే తపనే తప్ప సేవాదృష్టి ఎక్కడిది? ఆ ప్రాంత ఎమ్మెల్యే లేక ఎంపీ చుట్టూ తిరగడానికే సరిపోతోంది వాళ్లకు! తిరగకపోతే పనులు ఎలా జరుగుతాయి అంటారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా రాజకీయ మంత్రాంగానికి లోబడే కదా పనిచేసేది. పోనీ అందరికీ సహాయం చేస్తారా అంటే అదీ ఉండదు. తమ చుట్టూ తిరిగేవాళ్లకి, తాము ప్రస్తుతం ఏ రాజకీయ పక్షంలో ఉన్నారో వాళ్లకి మద్దతు తెలిపేవాళ్లకే అన్ని సహాయాలు. ఆ సహాయాలు పొందేవాళ్లు నిజంగా అర్హులా అంటే అదీ ప్రశ్నార్థకమే. ఇవన్నీ చూస్తుంటే నిరాశ, కోపం, విసుగూ ఏకకాలంలో వస్తాయి కార్తిక్," అంది ఆవేదనగా.

*అనిసెట్టి శ్రీధర్ **1990** నుంచి దాదాపు యాభై కథలు రాసారు. కొత్త బంగారులోకం కథాసంపుటి ప్రచురించారు. మరో కథాసంపుటి దేవుడుండే చోటు వెలువరించే ప్రయత్నంలో ఉన్నారు. ఒక కవితాసంపుటిని కూడా ప్రచురించారు. బ్యాంకు ఉద్యోగిగా పదవీ విరమణ చేసి, హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు.*



సంవత్సర పరిచయంలో మీదే వూరు, మీ నాన్న గారేం చేస్తుంటారు అని తప్ప తన వివరాలు అడగలేదు నేను. మా నాన్నగారు థియేటర్ ఆర్టిస్ట్ అని చెప్పింది గర్వంగా.

పేరడిగితే, "ఏం గూగుల్లో సెర్చ్ చేస్తావా," అంది. మొహమాటం ఉండదు.

"ఉద్యోగం రాగానే పెళ్లి. సరేనా?" ఒకసారి ధైర్యం చేసి అడిగేశాను.

"పెళ్లా? నిన్ను ఇంకా స్టడీ చెయ్యాలోయ్. కొన్ని పరీక్షలు పెట్టాలి," అంది.

"నువ్వు స్టడీ చేసి నాకు పరీక్షలా?"

"ప్రేమలో అంతేగా!"

తన పుట్టినరోజు ఆగస్ట్ 15 అని తెలిసి ఆరోజు సెలబ్రేట్ చేద్దామని అడిగాను.

"దేశమంతా నా పుట్టినరోజుని సెలబ్రేట్ చేసుకుంటోంది కదా.. మనం మళ్లీ విడిగా ఎందుకు?" అనేసింది.

*

ఒకరోజు తన పనిమీదే స్కూటర్‌పై ఒక బస్తీ గుండా తీసుకువెళుతున్నాను. ఇళ్లు లేకుండా ఉన్న కొంచెం ఖాళీస్థలంలో జనం ఒక వలయంలా గుంపుగా ఉన్నారు.

నడుమ... కర్రల మధ్య కట్టిన తాడు మీద ఒక అమ్మాయి బ్యాలెన్స్ కోసం చేతుల్తో ఒక గడ పట్టుకుని నడుస్తోంది, తలమీద రెండు బిందెలు ఒకదానిపై మరొకటి పెట్టుకుని! పిల్లలు ఆమె చేసే సాహసాలు చూసి చప్పట్లు కొడుతున్నారు. చుట్టూ చేరిన మగవాళ్ల దృష్టి మాత్రం ఆమె అందాల మీదే ఉన్నట్టుంది. వినోదం ఇళ్లల్లోకి, అరచేతుల్లోకి జొరబడిపోయాక ఇలాంటి కళల్ని ఆదరించేవారే కరువైపోయారు. పాపం వాళ్ల సంపాదన అంతంత మాత్రమే అయుంటుంది.

"ఇక్కడ ఆపెయ్. నువ్వు వెళ్లిపో," అంది పౌర్ణమి.

గంగిరెద్దుని ఆడించేవాడు, కోతుల్ని వెంటపెట్టుకు తిరిగేవాడు, కోయదొర, పూసలదండలు అమ్మే లంబాడీ స్త్రీలు... ఇలా ఎవరు కనిపించినా ఆగిపోతుంది. వాళ్లని తీసుకెళ్లి కూర్చోబెట్టి ఏ టిఫినో ఇప్పించి ఇంటర్వ్యూ చేస్తుంది. వాళ్లు ఉండే తండా, ఊరు దగ్గరే అయితే వాళ్లతోబాటు వెళ్లిపోతుంది. రెండు, మూడుసార్లు నేనే తీసుకెళ్లాను. వాళ్ల భాషలు కూడా కొంత నేర్చుకుంది.

"నీ ఆదర్శాలన్నీ వల్లిస్తుంటావా వాళ్ల దగ్గర?" అని అడిగాను ఒకసారి.

"వాళ్లలో ఏ విషయాల్లో మార్పు రావాలో పరిశీలిస్తాను. కొంతవరకు ప్రయత్నిస్తాను. మనం మరీ పూర్తిగా వాళ్ల స్పేస్‌లోకి జొరబడకూడదు. అందరూ మనలాగే ఆలోచించాలనీ, ప్రవర్తించాలనీ ఎదురు చూడకూడదు. నా విషయంలో నువ్వయినా అంతే," హెచ్చరిస్తున్నట్టు అంది.

"మరి నా విషయంలో నువ్వు?" రోషంగా అడిగాను.

"మంచి బాలుడు రాముడులాగ మరీ అంత బేలగా ఉండకూడదోయ్. లేకపోతే నేనేకాదు, నీ జీవితంలోకి ఎవత్తి వచ్చినా నిన్ను తొక్కేస్తుంది!"

*

మరుసటిరోజు కలిసినపుడు తను ముభావంగా ఉంది. "ఏంలేదు కార్తిక్... నిన్న ఆ అమ్మాయిని కలిశాను కదా. తన కథంతా వింటే మనసు చాలా భారంగా అనిపించింది. ఆ అమ్మాయి తల్లికి, తండ్రికి కులవృత్తి తప్ప మరొక పని చేతకాదు. బాల్యం నుండే తాడుపై నడవడం, పల్టీలు కొట్టడం, నిప్పుల్లోంచి దూకడం పిల్లకి అలవాటు చేసేశారు. ఆ పిల్లకేమో చదువు మీదే ధ్యాస. అలాగే కష్టపడి చదువుకుంటూ పదోతరగతి పాఠాలు కొంచెం కష్టంగా ఉండి ఒక పంతులుగారి దగ్గర ట్యూషన్‌కి వెళ్లింది. నువ్వు వెనకబడి ఉన్నావు... ఎక్స్‌ట్రా క్లాసెస్ అవసరమని ఆ పిల్లను పిలిచి... పశువులా బిహేవ్ చేశాడట ఆ నీచుడు!"

"అంత చిన్నపిల్ల మీద..." బాధగా అన్నాను.

"కామాంధుడికి విచక్షణ ఏం ఉంటుంది?"

"పోలీసులకి ఫిర్యాదు చెయ్యలేదా?"

'ఆమెకి అంత వయసులేదు. వాళ్ల నాన్నకి ధైర్యం లేదు. అందుకే...'

'అందుకే..?' కుతూహలంగా అడిగాను.

"వదిలేద్దామనే అనుకుందంట. అయితే వాడు, 'ఈ విషయం ఎవరికైనా చెప్పావో నిన్నూ, మీ నాన్నని

పాతిపెడతా. అయినా దొమ్మరిదానివి... మీ కులంలో ఇవన్నీ మామూలేకదే. మీ వృత్తే అదికదా, నాతో మొదలెట్టా అనుకో," అన్నాడంట. అందుకే రెండోసారి వాడి దగ్గరికెళ్లి లొంగిపోయినట్టు నటించి..."

"నటించి...?"

"బొడ్లో దాచుకున్న కత్తితో వాడి పురుషాంగాన్ని..."

"మై గుడ్‌నెస్. వాడు పోలీసులకు కంప్లయింటేం ఇవ్వలేదటనా?"

'ఎవరికి చెప్పుకుంటాడు, ఏమని చెప్పుకుంటాడు? మగవాడికి మానం పోవడమంటే అదేనేమో. ఆ అమ్మాయి ఎంత ధైర్యంతో, సంయమనంతో మాట్లాడు తోందో తెలుసా! ఎత్తుగా కట్టిన తాడు మీద నడవడం వల్ల వచ్చుంటుంది ఆ సంయమనం. ఆరేళ్ల వయసప్పుడు తనని ఎత్తైన గడకి ఒక చివర కూర్చోబెట్టి వాళ్ల నాన్న ఆ గడ రెండో చివర నడుముకి చుట్టుకున్న గుడ్డలో దోపుకుని బ్యాలెన్స్ నేర్పిస్తున్నపుడు వచ్చి ఉంటుంది ఆ ధైర్యం!'

"పిల్లల్ని అలా ప్రమాదంలోకి నెట్టడం న్యాయమేనా?"

"పిల్లల్ని చేతుల్తో పైకెగరేసి పట్టుకుంటామే, తాము పడిపోకుండా నాన్న పట్టుకుంటాడనే నమ్మకం ఉంటుందంటారు కదా. అది మన దృష్టిలో ఒక ఆట, ఒక ముద్దు. ఇది వాళ్ల జీవనాధారం అయినపుడు ఆ పిల్లకి ఆ మాత్రం నమ్మకం ఉండదా?"

"పాపం చదువు ఆపేసిందేమో!"

"లేదు, డిగ్రీ ఆఖరి సంవత్సరం పరీక్షలు రాయ బోతోందట."

'నిజంగా... చాలా గొప్ప విషయంకదా. బ్యాంకులు, రైల్వే లేకపోతే స్టాఫ్ సెలెక్షన్ కమిషన్... ఏవైనా పరీక్షలు రాయమని సలహా ఇచ్చావా?"

"ఇచ్చాను. కానీ పీజీ చేస్తుందంట."

'పీజీ చేసినా మళ్లీ అవే ఉద్యోగాలు కదా..."

"నేను పీహెచ్ చేస్తున్నానని తెలిసి తను కూడా చేస్తానంటోంది."

"నీ పిచ్చి ఆ అమ్మాయికి కూడా అంటించావా?" తల పట్టుకున్నాను.

"గువ్వలచెన్నడు ఏ సందర్భంలో అన్నారోకానీ ఆ అమ్మాయి పీహెచ్ చెయ్యడం కన్నా కులవృత్తే చేసుకోవాలంటావ్?" తీక్షణంగా చూస్తూ అడిగింది.

"రామరామ... నేనలా అన్నానా? జీవితంలో త్వరగా స్థిరపడాలని, ఆ అమ్మాయి భవిష్యత్తు గురించి చింతతోనే కదా నేను మాట్లాడింది. ఏమైనా అదొక పీడకల అనుకుని సాధారణజీవితం గడుపుతోంది కదా!"

"అంటే ఆ కులం అమ్మాయి కనుక తేలిగ్గా తీసుకుని మర్చిపోయింది. అదే మా స్థాయి అమ్మాయిలైతే అదొక ఘోర అవమానంగా భావించి, ఆ దుర్ఘటన నుండి తేరుకోలేక బతుకు నిస్సారంగా గడుపుతుండే వాళ్లు అని గొప్పగా ఫీల్ అవుతున్నావా?"

"అమ్మా కాళీ... శాంతించు. నేను స్త్రీ పక్షపాతినే అని రుజువు చేసుకోవాలంటే ఏం చెయ్యాలి?"

"రుజువు చేసుకోవలసిన సమయం, సందర్భం వస్తుందేమోలే బాబూ..."

చాలాసేపు మౌనంగా ఉండిపోయింది.

"ఆ అమ్మాయి ఎంత చదివినా, ఎంత పెద్ద ఉద్యోగంలో స్థిరపడినా ఆమెని గతం వెంటాడుతూనే



ఉంటుందేమో. చుట్టూ ఉన్న జనం తప్పితీయకుండా ఉంటారా? పెళ్లి చేసుకునేవాడైనా ఆరా తీస్తాడు కదా?" విచారంగా అంది.

"మనుషుల్లో మనం ఆశించినంత కాకపోయినా కొంత మార్పు వచ్చింది. ఇప్పుడు ప్రతిభని గుర్తించి గౌరవించేవాళ్లు ఎక్కువగానే ఉన్నారు," అన్నాను.

"మన సమాజం దృష్టిలో స్త్రీకేకదా శీలం కావల సింది. వాడెవడో పశువులా ప్రవర్తించాడని, ఆ అమ్మాయి తప్పేమీలేదని సహృదయంతో ఆదరించే వాళ్లు ఉంటారా?"

"ఎందుకుండరు? ఉంటారు. ఆ అమ్మాయికి అంతా మంచే జరుగుతుంది," ఓదార్పుగా అన్నాను.

*

యూనివర్సిటీలో జాతీయ యువజనోత్సవాలు జరుగుతున్నాయి.

"రేపు సాయంత్రం నీదేమైనా గోకులంలో శ్రీకృష్ణుడి ప్రదర్శన ఉందా?"

"అదేంలేదే," అన్నా అర్థమవక.

"అదే అమ్మాయిల్ని వెంటపెట్టుకుని తిరుగుతూ కాలక్షేపం చేస్తావేమో అని. ఆడిటోరియంకి వచ్చెయ్. నా ప్రదర్శన కూడా ఉంది."

"నీ ప్రదర్శనా? ఇంతవరకూ చెప్పనేలేదు. ఏం ప్రదర్శన?" ఆశ్చర్యంగా అడిగాను.

"ఆ... నాట్యప్రదర్శన!"

"నీకు డాన్స్ వచ్చా?" నా ఆశ్చర్యం రెట్టింప యింది.

"నాట్యం అంటే ఏంటోయ్... మన శరీర భాగాల్ని మన అదుపులో ఉంచుకోవడమే కదా!"

"నాకు కుదురుతుందోలేదో," బెట్టు చేశాను.

"ఏంచేస్తావ్ బాబూ... గదిలో కూర్చుని గుడ్లు పొదుగుతావా?"

నిన్న అరడజను కోడిగుడ్లు కొనుక్కోవడం చూసింది. నవ్వు బిగబట్టుకుని బింకంగా ఉన్నాను.

"రాకపోతే నీకే నష్టమోయ్. వస్తే నా ప్లాన్-బి తెలిసే అవకాశం ఉంది."

ఇలాంటి మెలికలు పెట్టడంలో సిద్ధహస్తురాలు. అయినా నేను వెళ్లకుండా ఎలా ఉండగలను?

*

యూనివర్సిటీ ఆవరణ అంతా కోలాహలంగా ఉంది. రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు జరుగు తున్నాయి. కొంతమంది విద్యార్థినులు గోండు నృత్యం ప్రదర్శించారు. వాళ్లలో పౌర్ణమి ఉందేమో అని చూశాను. లేదు. తెర వేసేశారు. సోలోగా ఇస్తుం దేమో...! అనుకున్నట్టే కొంతసేపటి తరువాత, 'ఇప్పుడు పీహెచ్ స్కాలర్ కుమారి పౌర్ణమి ప్రదర్శన ఉంటుంది,' అని ప్రకటించారు.

తెర తొలగింది.

నేను ఉన్నది యూనివర్సిటీ ఆడిటోరియంలోనేనా లేక మొన్న బస్తీలో ఉన్న జనం మధ్యనా అని దిగ్భ్రమకి లోనయ్యాను.

వేదికపైన నాలుగు గడల మధ్య కట్టిన తాడు... పౌర్ణమి ఒకగడ మీదుగా చులాగ్గా పైకి ఎక్కి ఒక పెద్దాయన అందించిన గడ అందుకుని తాడు మీదుగా ఎంతో అలవాటైన పనిలా తొట్రుపాటు లేకుండా నడుస్తోంది. ప్రశాంతంగా ఉన్న నదిలో పడవ ప్రయాణంలా ఉంది ఆమె నడక. అలాగే వెనక్కు నడిచి చివరకు రాగానే గడ సాయంతో కిందకు దూకేసింది.

ఇలాంటి ప్రదర్శన యూనివర్సిటీలో పైగా ఒక పీహెచ్ స్కాలర్ ఇవ్వడం ఎదురుచూడని విద్యార్థులు ఆశ్చర్యపోతున్నారు. ఆ పెద్దాయన్ని నిన్న ప్రదర్శన జరిగిన చోటు నుండి తీసుకువచ్చిందా?

ఊహు, కాదు... ఇప్పుడు అర్థమవుతోంది. ఆగస్ట్ పదిహేను తను పుట్టినతేదీ కాదు. పుట్టిన తేదీ తెలియని పిల్లలకి బడిలో పంతులుగారు ఇచ్చే బహుమతి అది.

ప్లాన్-బి తన కులవృత్తి అని గర్వంగా చెబు తోందన్నమాట. నిన్న బస్తీలో దొమ్మరి కళని ప్రదర్శిస్తున్న ఆ అమ్మాయి కథ... నాకు పెట్టదలచుకున్న పరీక్షా...?

ప్రహేళిక విడివడుతోంది.

తన జీవితం ఇంత వ్యథాభరితమైనదా? నా ఆలోచనలని పక్కకు పెట్టి స్టేజ్‌వైపు చూశాను. ఆ పెద్దాయన నడుముకి చుట్టుకున్న గుడ్డలో ఒక గడని

దోపుకుని నిలువుగా పట్టుకుని మోకాలిపై స్టేజ్ మీద కూర్చున్నాడు. పౌర్ణమి ఆ గడని పట్టుకుని పైకంటా ఎక్కి రెండు చేతులతో గడపైన తన పొట్టని ఆనించి కాళ్లూ, చేతులూ భూమికి సమాంతరంగా జాపి బ్యాలెన్స్ చేసుకుంది.

విజయశిఖరాన్ని అధిరోహించినట్టు సగర్వంగా నవ్వుతోంది పౌర్ణమి.

పొట్ట పట్టుకుని ఊరూరూ తిరుగుతూ, అనుమతించిన ఊళ్లో గుడిసెలు వేసుకుని సాహసాలు చేస్తూ, చాలీచాలని సంపాదనతో కుటుంబాన్ని నెట్టుకొస్తూ, టీచర్ ముసుగులో ఉన్న ఆ కామాంధుడి దాహానికి బలి అయినా, మానసికంగా తేరుకుని ఈ స్థాయికి చేరుకుందంటే ఆకాశమే వంగి అభివాదం చెయ్యదూ? శిఖరాలే పాదాక్రాంతం అవ్వవూ?

ప్రదర్శన ముగిసింది. అందరూ చప్పట్లు కొడుతున్నారు. చేతులు జోడించి నిలబడి ఉంది. పౌర్ణమి.

జనంలో నన్ను చూసి చెయ్యి ఊపుతూ ఒక చిరునవ్వు విసిరింది. 'ఏమోయ్ కార్తిక్... ఇప్పుడు చెప్పు... నన్ను పెళ్లి చేసుకుంటావా?' అని అడుగుతున్నట్టు అనిపించింది. నాలో ఆదర్శవాదిని సవాల్ చేస్తున్నట్టు ఉంది.

కో-ఆర్డినేటర్ చేతిలో మైక్‌తో వచ్చాడు.

"మనలో ఎవరైనా పల్లెలనుండి వచ్చిన విద్యార్థులు ఉంటే బహుశా వాళ్ల బాల్యంలో ఈ సాహసాలు చూసి ఉంటారు. అంతరించిపోతున్న ఈ కళని మళ్లీ మన ముందుకు తెచ్చిన మిస్ పౌర్ణమిగారికి అభినందనలు. వారికి సహకారం అందించిన వారు..." పేరు కోసం అన్నట్టు ఆగి చూశాడు.

నా బుర్రకి ఫ్లాష్‌లా తట్టింది.

'మా నాన్న థియేటర్ ఆర్టిస్ట్.'

అతని చేతిలో మైక్ అందుకుని, "మా నాన్నగారు పోలయ్యగారు," అంది పౌర్ణమి.

ఆడిటోరియం అంతా ఒక్కక్షణం నిశ్శబ్దం. మరు నిమిషం అందరూ లేచి నిలబడి చప్పట్లతో హోరెత్తించారు.

చప్పట్లు సద్దుమణుగుతూనే వడివడిగా వేదిక వైపు నడిచాను.

'విల్ యు మ్యారీ మి పౌర్ణమి,' అని ప్రతిపాదించడానికి అన్ని వందలమంది సమక్షం, అంతకుమించిన సందర్భం ఇంకెప్పుడు దొరుకుతుంది?

*సాక్షి ఫన్ డే, 21 ఏప్రిల్ 2024*



జ్ఞాపకాలు

❖ ఎ. జగన్నాథశర్మ



# కార్తీకం

కార్తీకం వచ్చిందంటే... అగ్రహారం పిల్లలందరికీ పండగలా ఉండేది. అడ్డాపుశీల ప్రయాణం, గుర్రప్పంతులు భోజనం గొప్ప అనుభూతిగా ఉండేది. ఆదివారం సాయంత్రానికే కుటుంబాలన్నీ స్వయం పాకాలతో అడ్డాపుశీల చేరుకునేవాళ్లు. అక్కడ శివుని గుడి చుట్టూ దేరాలు వేసుకుని రాత్రంతా కాలక్షేపం చేసేవారు. కిరోసిన్ పెట్రోమాక్స్ లైట్ల వెలుగుల్లో రాత్రి అన్నదే తెలిసేదికాదు. ఆడాడి, ఏ రాత్రివేళో పడుకునేవారు పిల్లలు. అప్పుడు వచ్చేవాడు గుర్రప్పంతులు. ప్రతి దేరా ముందు నిలిచి, పప్పు, ఉప్పు, బియ్యం... స్వయం పాకాలని సేకరించేవాడు. ఎవరింతిస్తే అంతే! ఏంటింత తక్కువ? పైగా పెద్ద కుటుంబంతో వచ్చారులాంటి మాటలు మాట్లాడేవాడు కాదు. 'తెల్లారితే కార్తీక సోమవారం. తొందరగా లేవండి! స్నానం చేసి, శివుణ్ణి దర్శించుకోండి! ఉపవాసం ఉండి, శివపంచాక్షరీ స్తోత్రాన్ని పఠించండి! సాయంత్రం ప్రసాదం స్వీకరించి మరీ తిరుగు ప్రయాణమవండి,' అనేవాడు.

ఇంకా తెల్లారేదేకాదు. చీకటి చీకటిగా ఉన్నప్పుడే గుర్రప్పంతులు శివపంచాక్షరీ స్తోత్రాన్ని బిగ్గరగా చదువుతూ అందరినీ మేలుకొలిపేవాడు. పిల్లలు సహా కుటుంబాలన్నిటినీ కోనేరుకి తరలించేవాడు. 'ఓం నమశ్శివాయ అంటూ స్నానాలు చెయ్యండయ్యా! తండ్రి ఆ నీటిలోనే ఉన్నాడు, తలచుకోండి,' అనేవాడు. స్నానాలు చేసినవారిని ఆలయానికి తీసుకునివచ్చి, అభిషేకాలు చేయించేవాడు.

కొండను తవ్వి, ఆలయాన్ని నిర్మించారు. కాశీ విశ్వేరస్వామి స్వయంభువు అక్కడ. చూసినకొద్దీ చూడాలనిపించే లింగం. దీపాల వెలుగులో స్వామి దివ్యంగా వెలిగిపోయేవాడు. హరహర మహదేవ అంటూ ముక్తకంఠంతో కీర్తించేవారంతా. ఇక్కడ ఈ గర్భగుడి నుంచి, అక్కడ కాశీలోని నదీతీరాన్ని కలుపుతూ సొరంగం ఉంది. అక్కణ్ణుంచి ప్రతిరోజూ ఓ ముని పుంగవుడో, మహారాజో గంగాజలంతో ఇక్కడకు వచ్చి, స్వామిని ఆ జలంతో అభిషేకించి, దర్శించుకునేవాడట! అదిగో! అదే సొరంగం. ఇప్పుడు మూసేశారు. ఎందుకంటే... చాలామంది ఈ సొరంగం నుంచి కాశీ వెళ్లేందుకు ప్రయత్నించి, విఫలమయ్యారనీ, వారంతా

అక్కడకుగానీ, ఇక్కడకుగానీ చేరుకోలేదనీ, ఏమైపోయారో తెలియరాలేదనేవాడు పూజారి. ఇంకెవరూ అటువంటి ప్రయత్నం చేయరాదని సొరంగాన్ని మూసేశారంటూ ఈ ఆలయం ఏనాటిదనుకున్నారు? పదిహేనువందల ఏళ్లనాటిదని అభిషేకంతోపాటు అభిభాషణను ముగించే వాడతను.

అభిషేకం ముగిసిన మరుక్షణం పిల్లలు సహా దగ్గరిలోని అడవికి చేరుకునేవాడు గుర్రప్పంతులు. పెద్దలను పిలిచేవాడుకాదు. వారంతా చీట్లపేకలో తల మునకలయి ఉండేవారు. అడవిలో చింతకాయలూ, ఉసిరికాయలూ తెంచి, మూటగట్టేవాడు. ఆనుకుని ఉన్న తోటల్లోంచి వంకాయలూ, సొరకాయలూ, గుమ్మడి కాయలూ రైతులనడిగి తీసుకునేవాడు. ఆబాలగోపాలం ఓ వందమందిదాకా వచ్చారయ్యా ప్రసాదానికి. మీరు కరుణించాలనేవాడు. వద్దన్నామా పంతులూ! తీసు కెళ్లు అనేవారు రైతులు. కూరగాయల్నీ, ఆకుకూరల్నీ మూటగట్టి పిల్లల నెత్తిన పెట్టి, పదండనేవాడు పంతులు. ఆసరికి మధ్యాహ్నం నాలుగయ్యేది. నకనకలాడేవారు పిల్లలు. అప్పుడు మడిగట్టుకునేవాడు పంతులు. సాయంగా ఓ పదిమంది ముత్తయిదువులు కూడా మడి గట్టుకుంటే ఆనందించేవాడు. వంటలప్పుడు ప్రారంభం అయ్యేవి.

ఉసిరికాయ పచ్చడి, చింతకాయ ముక్కలపులుసు, వంకాయ బటానీకూర, పెసరపప్పు, పాయసం, పెరుగు... ఎప్పుడెప్పుడు తింటారన్నట్టుగా ఊరించేవి. విస్తరాకులు వేసుకుని పిల్లలు కూర్చుంటే... ఆకాశంలో చుక్క రావాలి! అప్పుడే ముద్దపడేది అనేవాడు పంతులు. చుక్కకోసం చేతులు జోడించి నమస్కరిస్తూ కూర్చునేవారు పిల్లలు. ఊరకనే కూర్చుంటే ఏమొస్తుంది? చెప్పండిలా అంటూ శ్రీ శివ అష్టోత్తర శతనామావళిని తాను చెప్పి, అందరిచేతా వల్లెవేయించేవాడు పంతులు.

ఓం శివాయనమః, ఓం మహేశ్వరాయనమః, ఓం శంభవేనమః అంటూ అడ్డాపుశీలకొండంతా మారుమ్రోగి పోయేలా చేసేవాడు.

చీకటిపడి, చుక్క పొడవగానే వేడివేడి అన్నంపెట్టి, ఇంత నెయ్యివేసి, అంత పప్పు వేసి, కలుపుకోండింక అనేవాడు. కలుపుకుని తింటుంటే... ఎంత రుచిగా ఉండేదో పిల్లలకి. పప్పన్నం గురికడితే, అందులో పులుసు పోసి, ముద్దని పులుసులో ముంచుకుని తినండయ్యా! కైలాసం కనిపిస్తుందనేవాడు. కైలాసం కనిపించేదేమో! ఓం కైలాసవాసినేనమః అనేవారంతా.

ఉపవాసం ముగిసిన వెంటనే తిరుగుప్రయాణ మయ్యేవారు. గుర్రబ్బళ్లు, రెండెడ్లబళ్లలో అగ్రహారీకు లంతా బయల్దేరేవారు. దారి కనిపించేందుకు లైట్లు నెత్తిన పెట్టుకుని, బళ్లకు ఆ చివరా, ఈ చివరా ఇద్దరిద్దరు నడిచేవారు. పెద్దలు పొన్నుకర్రలు పట్టుకుని అటు నలుగురూ, ఇటు నలుగురూ వారికి సాయంగా ఉండే వారు. బండి ఎక్కడం ఆలస్యం, పిల్లలంతా నిద్రపోయే వారు. ప్రయాణంలో ముత్తయిదువులు పార్వతీకల్యాణం, సీతాకల్యాణం పాటలు పాడినా, పెద్దలు పాండవోద్యోగ విజయాలు పద్యాలు పాడినా పిల్లలు కదిలేవారు కాదు. అంతలా గాఢనిద్రపోయేవారు. తొలికోడి కూతకు అగ్రహారానికి చేరుకునేవి బళ్లు.

కార్తీకంలో నాలుగు సోమవారాలు, అదృష్టం కలిసి వస్తే అయిదు సోమవారాలు ఉండేవి. అయిదు సోమవారాలు ఉంటే ఆనందమే! ఓ వారం ఎక్కువగా గుర్రప్పంతులు వంటరుచి చూడొచ్చనుకునేవారు.

గుర్రప్పంతులు! అదేం పేరంటారా? మనిషి గుర్రంలా గట్టిగా ఉంటాడు. ఏ పనికయినా ముందుం టాడు. గుర్రంలా పరుగుదీస్తాడని గుర్రప్పంతులు అని అతనికి నామకరణం చేసింది అగ్రహారం. ఆ పేరుని బిరుదుగా భావించేడతను. ఇదంతా ఎప్పటిసంగతి అంటే... సుమారుగా అరవై డెబ్బయి ఏళ్లనాటి మాట. ఇప్పుడు గుర్రప్పంతులులేడు. అగ్రహారమూ, అడ్డాపుశీలా ఉన్నాయి.

అడ్డాపుశీలలో శివాలయం ఆధునిక అందాలను సంతకరించుకున్నదని విన్నాను. శివుణ్ణి చూసి చాలా రోజులైంది. అలాగే అగ్రహారాన్ని చూసి కూడా చాలా రోజులైంది. వెళ్లాలొకసారి!



జలపతి & శ్రీ అట్లూరి

# 2026లో కసిగా పనిచేస్తారట!

*అందరికీ అన్నీ కలిసిరావాలని లేదు. అలా ఈ ఏడాది కొంతమంది నటీనటులు అపజయాలు చూశారు. ఊహించని ఫ్లాపులు ఎదుర్కొన్నారు. అయితే వాళ్లు కుంగిపోలేదు. రెట్టించిన ఉత్సాహంతో కొత్త ఏడాదిలోకి దూసుకొస్తున్నారు. 2026లో కచ్చితంగా విజయాన్ని ఒడిసిపట్టుకుంటామంటున్నారు. ముందుగా హీరోల విషయానికొద్దాం.*

## కసికసిగా కొత్త ఏడాదిలోకి!

ఈ ఏడాది రామ్‌చరణ్ కు అస్సలు కలిసిరాలేదు. చేసింది ఒకే ఒక్క సినిమా. అది కూడా విఫలమైంది. అదే గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య చేసిన ఆ సినిమా బోల్తా కొట్టడంతో చాలా నిరాశ చెందాడు రామ్‌చరణ్. ఆ మూవీ కనీసం యావరేజ్ స్థాయిలో కూడా నిలబడకపోవడం మెగా ఫ్యాన్స్‌ను కూడా ఇబ్బంది పెట్టింది.

నిజానికి రామ్‌చరణ్‌కు ఇదే తొలి ఫ్లాప్ కాదు. ఇంకా చెప్పాలంటే, ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత చరణ్ ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయాడు. తండ్రి చిరంజీవితో కలిసి చేసిన ఆచార్య సినిమా కూడా చెర్రీకి కలిసిరాలేదు. ఆ తర్వాత వచ్చిన గేమ్ ఛేంజర్ మరింత దెబ్బకొట్టింది. అందుకే కొత్త ఏడాదిలో విజయం కోసం కసిగా పనిచేస్తున్నాడు. తన సర్వశక్తులు పెద్ది సినిమాపైనే పెట్టాడు. ఈ సినిమాతో అందరి నోళ్లు మూయించాలని ఫిక్స్ అయ్యాడు.





ఎన్టీఆర్ పరిస్థితి కూడా దాదాపు ఇలానే ఉంది. చరణ్ అంత దారుణంగా కాకపోయినా ఆర్ఆర్ఆర్ తర్వాత 'దేవర'తో విజయాన్నందుకున్నాడు తారక్. అయితే అక్కడ్నుంచి అదే ఊపును కొనసాగించలేక పోయాడు. నేరుగా హిందీలో చేసిన *వార్-2* సినిమా ఎన్టీఆర్ కెరీర్ పై ప్రభావం చూపించింది.

*వార్-2* సినిమా టైమ్‌లో కాస్త అత్యుత్సాహం చూపించాడు ఎన్టీఆర్. సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందనే అతివిశ్వాసంతో ఏకంగా కాలర్ ఎగరేశాడు. కానీ *వార్-2* దారుణమైన పరాజయాన్ని మూటగట్టుకుంది. ట్రోలింగ్‌కు అడ్డాగా మారింది. దీంతో ఎన్టీఆర్ కాస్త వెనక్కు తగ్గాల్సి వచ్చింది.

ఓవైపు *వార్-2* చేసిన గాయాలు పచ్చిగా ఉంటున్న సమయంలోనే, ప్రశాంత్ నీల్‌తో చేస్తున్న సినిమాపై అనుమానాలు మొదలయ్యాయి. ఈ సినిమా సరిగ్గా రావడం లేదని, స్వయంగా ఎన్టీఆర్ తన లుక్ పై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్టు ఊహాగానాలు చెలరేగాయి. వీటికి ఊతమిస్తూ, సినిమా షూటింగ్ కూడా కొన్నాళ్లు నిలిపివేశారు. ఇదే టైమ్‌లో తారక్‌ను గాయాలు కూడా ఇబ్బందిపెట్టాయి. కొన్నాళ్లపాటు ఇంట్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. వీటన్నింటినీ మరిపించేలా, 2026లో గట్టిగా బౌన్స్ బ్యాక్ అవ్వాలని నిర్ణయించుకున్నాడు ఎన్టీఆర్. నీల్ సినిమా మళ్లీ మొదలవుతోంది. ఈ సినిమాతో తన పవరేంటో చూపించాలని తారక్ గట్టిగా డిసైడయ్యాడు.

కసిగా పనిచేస్తున్న హీరోల్లో విజయ్ దేవరకొండ కూడా ఉన్నాడు. కెరీర్‌పరంగా ఇతడి పరిస్థితి కూడా ఏమాత్రం బాగాలేదు. సినిమాలకు మంచి ఓపెనింగ్స్ వస్తున్నాయి కానీ ఆ తర్వాత నిలబడడంలేదు. ఫలితంగా ఫ్లాపులు చూడాల్సి వస్తోంది. తన స్టార్‌డమ్‌ను, నటనా పటిమను సరైనపద్ధతిలో ఉపయోగించుకోలేకపోతున్నానే భావన విజయ్‌లో కూడా ఉంది. అందుకే 2026 కోసం గట్టిగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. దానికోసం కసిగా పనిచేస్తున్నాడు.

గతేడాది ది ఫ్యామిలీ స్టార్ సినిమాతో ఘోర పరాజయాన్ని చవిచూశాడు విజయ్ దేవరకొండ. కింగ్డమ్ సినిమా తనకు ఆనందాన్నిస్తుందని చాలా ఎదురు చూశాడు. కానీ ఆ సినిమా కూడా ఫెయిల్ అవ్వడంతో కెరీర్‌పరంగా డైలమాలో పడ్డాడు. ప్రస్తుతం రెండు సినిమాలు చేస్తున్నాడు. కేవలం కంటెంట్‌ను నమ్ముకొని తెరకెక్కుతున్న ఆ రెండు సినిమాలతో వచ్చే ఏడాది తిరిగి



తన ప్రాభవాన్ని వెనక్కుతెచ్చుకునే పనిలో బిజీగా ఉన్నాడు ఈ యంగ్ హీరో.

ఇక రవితేజ సంగతి సరేసరి. ఈమధ్యకాలంలో ఈ సీనియర్ హీరో నుంచి విజయాల కంటే ఫ్లాపులే ఎక్కువగా వచ్చాయి. సరైన కంటెంట్ అందించడంలో ప్రతిసారి ఫెయిల్ అవుతూ వస్తున్నాడు మాస్‌రాజా. *రావణాసుర, టైగర్ నాగేశ్వరరావు, ఈగల్, మిస్టర్ బచ్చన్, మాస్ జాతర*... ఇలా ప్రతి సినిమాతో పరాజయమే పలకరిస్తోంది. ప్రతిసారి బౌన్స్‌బ్యాక్ అవుతాడని చూడడం సినిమా విడుదల తర్వాత నిరుత్సాహపడడం అభిమానుల వంతయింది.

అందుకే ఈసారి రూటు మార్చాడు రవితేజ. వరుసగా చేస్తూ వస్తున్న మాస్ సినిమాల పరంపర నుంచి కాస్త పక్కకు జరిగాడు. ఈసారి కుటుంబ కథాచిత్రంలో నటిస్తున్నాడు. *భర్త మహాశయులకు విజ్ఞప్తి* అనే సాఫ్ట్ మూవీలో నటిస్తున్నాడు. తిరుమల కిషోర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా టైటిల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్ ఆకట్టుకునేలా ఉంది. 2026లో ఈ సినిమాతో ఎట్టి పరిస్థితుల్లో విజయాన్నందుకోవాలని ఫిక్స్ అయ్యాడు రవితేజ. దీనికోసం కసిగా పనిచేస్తున్నాడు. కొత్త ఏడాదైనా మాస్ మహారాజ్‌కు కలిసొస్తుందేమో చూడాలి.

రవితేజలాంటి పరిస్థితే శర్వానంద్‌ది కూడా. ఎన్ని ప్రయోగాలు చేసినా, ఎంత ప్రయత్నించినా విజయం మాత్రం వరించడంలేదు. *ఒకే ఒక జీవితం* అనే సక్సెస్ మినహాయిస్తే, ఆ చిత్రానికి ముందు, ఆ చిత్రం తర్వాత శర్వానంద్‌కు విజయాల్లేవు. *ఒకే ఒక జీవితం* సినిమాకు ముందు ఆడవాళ్లు మీకు జోహార్లు, మహాసముద్రం, శ్రీకారం లాంటి సినిమాలు చేశాడు. ఆ సినిమా తర్వాత మనమే అనే మూవీ చేశాడు. ఒక్క ముక్కలో చెప్పాలంటే అన్నీ ఫ్లాపులే. అందుకే ఈసారి బైకర్ పై పూర్తిగా ఫోకస్ పెట్టాడు. తెలుగులో తొలి బైక్ రేసింగ్ మూవీగా పేరు తెచ్చుకున్న ఈ ప్రాజెక్టుపై కసిగా పనిచేస్తున్నాడు. దీని కోసం బాగా స్లిమ్ అయ్యాడు కూడా. ఈ సినిమా తర్వాత అతడు నటిస్తున్న నారీనారీ నడుమ మురారి విడుదలవుతుంది.

నితిన్ సంగతి సరేసరి. శర్వానంద్‌కు కనీసం మధ్యలో ఓ హిట్ పడింది. నితిన్‌కు వరుసగా అన్నీ పరాజయాలే. మ్యాస్ట్రో, మాచర్ల నియోజకవర్గం, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్, రాబిన్‌హుడ్, తమ్ముడు... ఇలా వరుసపెట్టి పరాజయాలు పలకరించాయి నితిన్‌ని. మరీ ముఖ్యంగా తమ్ముడు సినిమా ఈ హీరోను బాగా నిరాశపరిచింది. ఎట్టి పరిస్థితుల్లో గురి తప్పదనుకున్న ఈ సినిమా కూడా నితిన్‌కు కలిసిరాకపోవడం బాధాకరం. ఈ సినిమాతో అతడు గ్యాప్ తీసుకున్నాడు. కొత్త ఏడాదిలో కొత్త ప్రాజెక్టుపై కసిగా పనిచేసి, సరికొత్త విజయం అందుకోవాలని చూస్తున్నాడు.

కొత్త పెళ్లికొడుకు అఖిల్ అక్కినేని కూడా కొత్త ఏడాదిపై భారీగా ఆశలు పెట్టుకున్నాడు. టచ్ చేసిన ప్రతి సినిమా విఫలమవుతున్న నేపథ్యంలో, సినిమాలకు గ్యాప్ ఇచ్చి వ్యక్తిగత జీవితంపై ఫోకస్ పెట్టాడు. పెళ్లి చేసుకున్నాడు. ఇప్పుడు తిరిగి సినిమాల్లోకి వచ్చాడు. ప్రస్తుతం లెనిన్ అనే మూవీ చేస్తున్నాడు. వచ్చే ఏడాది రాబోతున్న ఈ సినిమా కోసం గట్టిగా కష్టపడుతున్నాడు. 2023లో ఏజెంట్ సినిమా చేశాడు అఖిల్. అప్పట్నుంచి మళ్లీ తెరపైకి రాలేదు. వచ్చే ఏడాది తిరిగి థియేటర్లలోకి వస్తున్నాడు. అంటే కెరీర్‌లో దాదాపు మూడేళ్లు గ్యాప్ అన్నమాట.

సిద్ధు జొన్నలగడ్డ, అఖిల్‌లా గ్యాప్ తీసుకోలేదు. వరుసపెట్టి సినిమాలు చేస్తున్నాడు. కానీ విజయాలు

మాత్రం వరించడంలేదు. ఇంకా చెప్పాలంటే టిల్లూ స్క్వేర్ తర్వాత సిద్ధూకు హిట్ లేదు. భారీ అంచనాల మధ్య జాక్ చేశాడు. తాజాగా తెలుసుకదా అనే సినిమాను రిలీజ్ చేశాడు. ఈ రెండూ వేటికవే ఫ్లాపులుగా మిగిలాయి. దీంతో తన తదుపరి చిత్రం కోహినూర్ పై గంపెడాశలు పెట్టుకున్నాడు. వచ్చే ఏడాది థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమాకోసం కసిగా పనిచేస్తున్నాడు.

వీళ్లు మాత్రమే కాదు. శ్రీవిష్ణు, కల్యాణ్‌రామ్, విశ్వక్ సేన్ కూడా కొత్త ఏడాదికోసం కసిగా పనిచేస్తున్నారు. సామజవరగమన హిట్ తర్వాత ఓం భీమ్ బుష్, శ్వాగ్ అనే రెండు ఫ్లాపులిచ్చిన ఈ హీరో, సింగిల్‌తో కాస్త కోలుకున్నాడు. వచ్చే ఏడాది సాలిడ్ హిట్ అందించేందుకు కష్టపడుతున్నాడు. కొత్త ఏడాదిలో పెద్ద బ్యానర్లలో సినిమాలు చేస్తున్నాడు ఈ మినిమం గ్యారెంటీ హీరో.

కల్యాణ్‌రామ్ కూడా ఈ ఏడాది బోణి కొట్టలేక పోయాడు. వచ్చే ఏడాది హిట్‌కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాడు. ఈ ఏడాది అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా చేశాడు కల్యాణ్‌రామ్. భారీ అంచనాలతో వచ్చిన ఈ సినిమా హిట్టవ్వలేదు. అంతకంటే ముందొచ్చిన డెవిల్, అమిగోస్ సినిమాలు కూడా పరాజయాన్నే మిగిల్చాయి. అలా హ్యాట్రిక్ ఫ్లాపులిచ్చిన కల్యాణ్‌రామ్ కొత్త ఏడాదిలో మరింత కసిగా పనిచేసి హిట్ కొట్టాలనుకుంటున్నాడు.

విశ్వక్‌సేన్‌ను కూడా ఈ ఏడాది విజయం వరించలేదు. ఆ మాటకొస్తే, కల్యాణ్‌రామ్‌లా ఈ హీరో కూడా హ్యాట్రిక్ ఫ్లాపులిచ్చాడు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాకీ, లైలా సినిమాలు వేటికవే పరాజయాన్ని మూటగట్టుకున్నాయి. ప్రస్తుతం జాతిరత్నాలు దర్శకుడితో సినిమా చేస్తున్నాడు విశ్వక్. ఈ మూవీతోపాటు స్వీయ దర్శకత్వంలో దాస్ కా ధమ్కీ-2ను కూడా తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉన్నాడు. మరో మూడు ప్రాజెక్టులు కూడా పైప్ లైన్‌లో ఉన్నప్పటికీ, వెంటనే విడుదలకు సిద్ధమవుతున్న ఫంకీ సినిమాపైనే విశ్వక్ ఫోకస్ మొత్తం ఉంది.

ఇలా హీరోలు మాత్రమే కాదు, హీరోయిన్లు కూడా కొత్త ఏడాదికోసం కసిగా పనిచేస్తున్నారు. వీళ్లలో ముఖ్యమైన హీరోయిన్ సమంత. చాన్నాళ్లుగా మెయిన్ స్ట్రీమ్ సినిమాకు దూరమైన ఈ ముద్దుగుమ్మ, కొత్త ఏడాదిలో కొత్త సినిమాతో పలకరించనుంది. నందినీ రెడ్డి దర్శకత్వంలో ఆమె చేస్తున్న మా ఇంటి బంగారం మూవీ ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉంది. ఈ సినిమాతో ఆమె తెలుగుతెరపై బౌన్స్‌బ్యాక్ అవ్వాలనుకుంటోంది.

ఇక శ్రీలీల కూడా సక్సెస్ కోసం వెయిటింగ్. 2023లో వచ్చిన *భగవంత్ కేసరి* తర్వాత ఆమెకు ఒక్కటంటే ఒక్క విజయం లేదు. ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్, *గుంటూరు కారం*, రాబిన్‌హుడ్, జూనియర్, మాస్ జాతర... ఇలా అన్నీ ఫ్లాపులే. అందుకే కొత్త ఏడాదిలో *ఉస్తాద్ భగత్‌సింగ్*తో విజయం అందుకోవాలని చూస్తోంది. పనిలోపనిగా అటు బాలీవుడ్‌లో కూడా కొత్త ఏడాది ఘనంగా అరంగేట్రం చేయాలనుకుంటోంది.

ఇలా చాలామంది హీరో హీరోయిన్లు కొత్త ఏడాదిలో శుభారంభం కోసం కసిగా పనిచేస్తున్నారు.



# Unveiling The Box Of Your Luxury Home

**SESHAIAH BELLAM**
Realtor, DFW Area

SESHAIAH BELLAM



I am a realtor, and I work for REKonnection, LLC, Texas.
I can **assist/guide you in Buying/Selling single-family residential houses or leasing-related transactions in Texas**
(Anywhere in Texas including Dallas, Austin, and Houston areas).
I work full-time in Real estate so I can better take care of your needs on time. I can help you find your dream home or investment home. If you are a Buyer or Seller or want to invest your money in finding homes, or you would like to lease / rent your house, don't hesitate to contact me. For new homes only taking $500 and the rest will be given to the buyer.
If you have any questions, please feel free to reach out.
Thank you and you have a great day.

(602) 625-1999 | seshu.realtor@gmail.com | REKONNECTION LLC

**$500 Commission only for New Homes**